www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 15   సంచిక : 124  గురువారం, జనవరి 29, 2026, పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మహారాష్ట్ర రాజకీయాల్లో
# తీరని విషాదం




- విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం
- పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి

**ముంబై,జనవరి 28:** మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా మిగతా 2లో...



## గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

## మేడారం జాతరలో
# జనసందడి

**ములుగు,జనవరి 28:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క - సారలమ్మ మహా జాతర మొదలయ్యింది. లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు. అలాగే గురువారం సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు మిగతా 2లో...



## మున్సిపల్ ఎన్నికల్లోనూ
# సత్తా చాటుతాం

- పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక
- మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది
- సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పలేదు
- దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు - మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

2లో



## మున్సిపల్ ఎన్నికల్లో సిఎం ప్రచారం

3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి

2లో




వివరాలు 2లో

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్



- రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు
- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జనవరి28:** ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు మిగతా 2లో...



## బోధనలో నాణ్యత
# పెరగాలి

- ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన
- విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష

2లో

## మేడారం భక్తులకు
# ఇబ్బంది రావద్దు

- అధికారులతో మాట్లాడిన మంత్రి పొంగులేటి

2లో

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఆదివాసులు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



వివరాలు 2లో

(మొదటి పేజీ తరువాయి)

## మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థాలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

## మేడారం జాతరలో జనసందడి

చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారంసాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది. మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గద్దెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు.మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర ప్రారంభం కావడంతో ములుగు జిల్లాలోని అడవులన్నీ భక్తజనసంద్రంగా మారాయి. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండగగా పేరొందిన ఈ జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించడం. సారలమ్మ గద్దెపైకి వస్తున్న తరుణంలో వేలాది మంది భక్తులు జంపన్న వాగు వద్దకు పోటెత్తడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడుతోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా భక్తులందరూ బస్సుల ద్వారా, సొంత వాహనాల ద్వారా నేరుగా వాగు వద్దకు చేరుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. మేడారం వచ్చే ప్రతి భక్తుడు ముందుగా జంపన్న వాగును సందర్శించడం ఒక ఆచారంగా వస్తోంది. ఇక్కడ పుణ్యస్నానం ఆచరించిన తర్వాతే అమ్మవార్ల గద్దెల దర్శనానికి వెళ్లడం సంప్రదాయం. భక్తులు తమ వెంట తెచ్చుకున్న అమ్మవారి ప్రతిమలను వాగులో పవిత్రంగా కడిగి, పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇళ్ల వద్ద ప్రతిష్టించుకున్న గద్దెలను మేడారం తీసుకువచ్చి, ఇక్కడ జంపన్నకు మొక్కులు అప్పగిస్తారు. తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు కృతజ్ఞతగా 'ఎత్తు బంగారం' అంటే తమ బరువుకు సమానమైన బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించేందుకు సిద్ధమవుతారు. ముఖ్యంగా అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన వెదురు లంకలను (ఎదురు కర్రలు) పట్టుకుని భక్తిపాటలు పాడుతూ భక్తులు చేసే సందడి జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## మున్సిపల్ ఎన్నికల్లో సిఎం ప్రచారం

### 3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 28:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వంకూడా మొదలయ్యింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

## బోధనలో నాణ్యత పెరగాలి

### ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన
### విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష



**హైదరాబాద్,జనవరి 28** ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమా వేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభ వం కలిగిన ప్రొఫెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలో చనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణా ళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.

## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

### అధికారులతో మాట్లాడిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జనవరి28:** మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోటి భక్తుల కొంగు బంగారం, తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో అత్యంత పవిత్రమైన మొదటి ఘట్టం బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో సచివాలయం నుండి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీతో మేడారంలో ట్రాఫిక్ విధులను పర్యవేక్షిస్తున్న సిబ్బందితో మంత్రి మాట్లాడారు. తొలి రోజు కావడంతో భక్తుల సంఖ్య , సారలమ్మ వార్ల రాక ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, జాతరలో నెలకొన్న పరిస్థితులు గురించి ఆరాతీశారు. ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

**పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం**
**జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు**
**వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు**
**ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం**
**వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్**
**పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న**
**భారత్ పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి**
**రాష్ట్రపతి ప్రసంగం**



**న్యూఢిల్లీ,జనవరి28:** దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవల ందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజా ధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోదీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొనివెళ్లారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)




వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్స్‌డ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నాపాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటులో ఉంది. వ్యవస్‌టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమీషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యి మంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

**పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక**
**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక**
**మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది**
**సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పలేదు**
**దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు**
**మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**




**ఖమ్మం,జనవరి28:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విబేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు పక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ బాధ్యులు తదేక దృష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలిచి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఎన్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు భట్టి. తమ కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుంది.. రాష్ట్ర భవిష్యత్తే తమ లక్ష్యమని అన్నారు. ఫ్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దేముున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను తాను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారని ఫైర్ అయ్యారు భట్టి. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు భట్టి.సిఎం లేనప్పుడు ప్రధాన సమస్యలను చర్చించేందుకు తనతో కలిసినట్లు వెల్లడించారు.

ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ÷ర్ అయ్యా రు. సీఎం రేవంత్ దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు.




## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

**ములుగు,జనవరి28:** సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు.

# భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు



















## జంపన్న వాగు లో భక్తుల పుణ్య స్నానాలు

**(మేడారం)ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 28 )పీపుల్స్ న్యూస్):**ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీ గా వస్తుంది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శివ సత్తుల పునకాలతో జంపన్న వాగులో "పదివేల దండలే తల్లి అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు.

# రైతు లేనిదే దేశం లేదు, రైతే దేశానికి రారాజు

## సీనిహీరో మహేశ్ ఫ్యాన్స్ యూత్ లీడర్ కందుల మహేశ్



**ఖమ్మం/నేలకొండపల్లి/జనవరి 28/(పీపుల్స్ న్యూస్)**రైతు లేనిదే దేశం లేదు అని దేశానికి అన్నం పెట్టే రైతులను అందరు గౌరవించాలని మహేశ్ ఫ్యాన్స్ యూత్ లీడర్ కందుల మహేశ్ అన్నారు. ముఖ్యంగా వరి మొక్కజొన్న లాంటి పంటల్లో ఎప్పటికప్పుడు కొత్త విత్తనాలు నాటడం వల్ల అధిక దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది అని కందుల మహేష్ అన్నారు. యూరియా అధికంగా వాడటం వల్ల భూసారం తగ్గిపోయి పంట దిగుబడి శాతం తగ్గిపోతుందని కందుల మహేష్ అన్నారు. వ్యవసాయంలో కొత్త రకమైన సేంద్రియ పద్ధతులు పాటిస్తే రికార్డు స్థాయిలో చరిత్ర తిరగ రాయవచ్చని కందుల మహేష్ అన్నారు. ఖమ్మం జిల్లాలో రైతులు వ్యవసాయానికి సంబంధించి సబ్సిడీ యంత్రాలపై దృష్టి పెట్టాలని, సేంద్రియ వ్యవసాయం పై అవగహన కలిగివుండాలని మహేష్ అన్నారు. ఒక రైతుగా జీవించడం చాలా గర్వకారణం అని కందుల మహేష్ అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రైతు కూడా భారీ స్థాయిలో పంటలు పండించాలని వ్యవసాయశాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలన్నారు. జాబ్ బిజినెస్ కంటే కూడా వ్యవసాయం చాలా గొప్పది అని కందుల మహేష్ అన్నారు. అందరూ డబ్బు కోసం పని చేస్తారు ఒక్క రైతు మాత్రమే దేశం కోసం పనిచేస్తాడు. ఖమ్మం జిల్లాలో యువకులు కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కందుల మహేష్ అన్నారు. వ్యవసాయం అంటే నాకు కూడా చాలా ఇష్టం అని మహేష్ ఫ్యాన్స్ యూత్ లీడర్ కందుల మహేష్ అన్నారు.

# కన్నెపల్లి నుంచి సారలమ్మ గద్దె పైకి రాక






**మేడారం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 28( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క-సారలమ్మ మహా జాతర తొలిరోజు ఆచారాల ప్రకారం కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత గద్దెపైకి రాక రాక సందర్భంగా సర్వం సిద్ధం చేసిన పూజార్లు.

# జర్నలిస్టులకు టీ షర్టు పంపిణీ

## మంత్రి సీతక్క






**మేడారం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 28 (పీపుల్స్ న్యూస్):** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులకు,మీడియా ప్రతినిధులకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.

# మేడారం జాతర ఏర్పాట్లు అభినందనీయం

### భక్తుల హర్షం
### తక్కువ సమయంలో దర్శనం
### క్యూ లైన్ ఇబ్బందులు లేవు

**మేడారం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 28 (పీపుల్స్ న్యూస్):**శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈసారి మేడారంలో తక్కువ సమయంలో దర్శనం జరుగుతోందని, భారీ రద్దీ ఉన్నప్పటికీ ఎక్కడా తొక్కిసలాటలు జరగకుండా, క్యూ లైన్లో ఇబ్బందులు లేకుండా దర్శనం సాఫీగా సాగుతోందని భక్తులు పేర్కొంటున్నారు.క్రమపద్ధతిలో ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, పోలీసులు, వాలంటీర్ల నిరంతరం మార్గనిర్దేశం చేయడంతో దర్శనానికి ఎక్కువ సమయం పట్టడం లేదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని, స్వల్ప వ్యవధిలోనే దర్శనం పూర్తవుతోందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అలాగే, మేడారం చేరే రహదారులు వెడల్పుగా, సౌకర్యంగా ఉండటంతో వాహనాల రాకపోకలు సులభంగా



సాగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని భక్తులు తెలిపారు. పార్కింగ్ ప్రాంతాల నుంచి గద్దెల వరకు స్పష్టమైన దారి సూచనలు ఏర్పాటు చేయడంతో దారి తప్పే పరిస్థితి లేకుండా ఉందని పేర్కొన్నారు.భారీగా భక్తులు తరలివస్తున్నప్పటికీ వైద్య సేవలు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత,భద్రతా చర్యలు అన్నీ సమర్థవంతంగా అమలవుతున్నాయని



భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా వైద్య సిబ్బంది, అంబులెన్సులు అందుబాటులో ఉండటం భక్తులకు భరోసానిస్తోందని తెలిపారు .మొత్తంగా, భక్తుల సౌకర్యాన్ని ప్రధానంగా తీసుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లు ప్రశంసనీయమని, అధికారుల సమన్వయంతో ఈసారి మేడారం జాతర ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో సాగుతోందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మేడారం జాతరలో ఆయుష్ వైద్య సేవలు

### 6 వేల మందికి పైగా భక్తులకు ఉచిత చికిత్స
### దుష్ప్రభావాలు లేని సంప్రదాయ వైద్యంపై పెరుగుతున్న విశ్వాసం

**(మేడారం )ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 28 (పీపుల్స్ న్యూస్)**మీడియా సెంటర్, మేడారం:శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం మహాజాతర సందర్భంగా భక్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆయుష్ వైద్య శిబిరం ద్వారా ఇప్పటికే 6 వేల మందికి పైగా భక్తులు ఉచితంగా చికిత్స పొందారు.జనవరి 6వ తేదీ నుంచి ఆయుష్ వైద్య సేవలు ప్రారంభం కాగా, సంప్రదాయ వైద్య విధానాలపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో రోజురోజుకూ శిబిరాన్ని ఆశ్రయించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మేడారానికి వచ్చే భక్తుల్లో ముఖ్యంగా కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారు ఎక్కువగా ఆయుష్ శిబిరానికి వస్తున్నారని వైద్యులు తెలిపారు.ఒక్కరోజే 828 మందికి చికిత్స ఇప్పటి వరకు మొత్తం 6 వేల మందికి పైగా భక్తులు ఆయుష్ వైద్య సేవలు పొందగా, ఒక్కరోజే 828 మంది భక్తులు చికిత్స పొందారు.వారిలో ఆయుర్వేదం: 286 మంది యునానీ: 223 మంది హోమియోపతి: 329 మంది ఆయుష్ మందులపై పెరిగిన విశ్వాసం దుష్ప్రభావాలు లేని సంప్రదాయ వైద్య విధానాలపై భక్తుల్లో విశ్వాసం పెరుగుతున్నదని ఆయుష్ వైద్యులు తెలిపారు. గతంలో కంటే ఈసారి ఆయుష్ వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో శిబిరానికి వచ్చే వారి సంఖ్య రోజురోజుకూ అధికమవుతోందని పేర్కొన్నారు.పూర్తి స్థాయి వైద్య సిబ్బంది, మందుల అందుబాటు మేడారం జాతర అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆయుష్ వైద్య శిబిరంలో 25






నుంచి 30 మంది సిబ్బంది,మంది ఆయుష్ వైద్యులు, ఫార్మాసిస్టులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారు.భక్తులకు అవసరమైన అన్ని రకాల ఆయుష్ మందులను ముందుగానే సమకూర్చి, ఎలాంటి కొరత లేకుండా చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.భక్తుల సేవలో ఆయుష్మేడారం మహాజాతరకు తరలివచ్చే భక్తులకు సంప్రదాయ వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆయుష్ వైద్య శిబిరం ద్వారా భక్తులకు సురక్షితమైన, ప్రభావవంతమైన చికిత్స అందుతోందని అధికారులు వెల్లడించారు. ఆయుష్ వైద్య సేవల పట్ల భక్తులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# పవర్‌హౌస్.. ఎన్నో అనారోగ్య సమస్యలకు రామబాణం.. ఈ పొడి గురించి తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..

మన కణాల ఆరోగ్యానికి యాంటీ ఆక్సిడెంట్లు అత్యవసరం. ఆధునిక ఆహారపు అలవాట్లు వీటిని తగ్గిస్తున్నాయి. మునగాకు పొడి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లైన క్వెర్సటిన్, క్లోరోజెనిక్ యాసిడ్‌లను సమృద్ధిగా అందిస్తుంది. ఇది కణాలను రక్షించి, రిపేర్ చేసి,శుభ్రం చేయడంలో అద్భుతంగా సహాయపడుతుంది. దీని ప్రయోజనాలు శాస్త్రీయంగా నిరూపితమయ్యాయి.మన శరీరంఅనేక కోట్ల కణాలతో కూడిన అవయవాల సముదాయం. కణాలు ఆరోగ్యంగా ఉంటేనే మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కణాలు దెబ్బతినకుండా రక్షించుకోవడానికి, రిపేర్ చేసుకోవడానికి, శుభ్రం చేసుకోవడానికి యాంటీ ఆక్సిడెంట్లు అత్యంత కీలకమైనవి. అయితే, వండిన, వేయించిన, నిల్వ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ వంటి వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల శాతం బాగా తగ్గిపోతుంది. దీనివల్ల కణాలు బలహీనపడి, జబ్బుల బారిన పడే అవకాశం పెరుగుతుంది. అలాంటి వాటికి రిపేర్ చేయడానికి మునగాకు పొడి.. రామబాణంలా పనిచేస్తుందంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. మునగాకు పొడి.. ఐరన్, కాల్షియం, విటమిన్లు (A, C, E), యాంటీఆక్సిడెంట్లతో నిండిన అద్భుతమైన పోషకాహారం. ఇది రక్తహీనతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. లైంగిక సమస్యలను దూరం చేస్తుంది. షుగర్ కంట్రోల్, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ మెరుగుపరచడం, చర్మం, జుట్టుసంరక్షణకు సహాయపడుతుందిమునగాకు పొడి ఈ యాంటీ ఆక్సిడెంట్ల లోపాన్ని తీర్చడానికి అద్భుతమైన పరిష్కారం. మునగాకులో క్వెర్సటిన్, క్లోరోజెనిక్ యాసిడ్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. 2014లో పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, రోజుకు 14 గ్రాముల (7 గ్రాములు ఉదయం, 7 గ్రాములు సాయంత్రం) మునగాకు పొడిని మూడు నెలల పాటు తీసుకుంటే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ నిల్వలు 44% పెరుగుతాయి. ఇది కణాలను జబ్బుల బారి నుండి రక్షించడంలో, వాటిని రిపేర్ చేయడంలో దాదాపు 50% సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ అద్భుతమైన ప్రకృతి ప్రసాదాన్ని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా మనం ఆరోగ్యంగా జీవించవచ్చంటున్నారు.అయితే, ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల నిల్వలను బాగా తగ్గిస్తున్నాయి. ఈ లోపాన్ని తీర్చి, యాంటీ ఆక్సిడెంట్లను శరీరంలో పెంచడానికి మునగాకు పొడి అద్భుతంగా ఉపయోగపడుతుంది.మునగాకు పొడిని వివిధ రకాలుగా ఆహారంలో భాగం చేసుకోవచ్చు:మునగాకు పొడిని.. స్నాక్స్, టిఫిన్, అన్నంలో కలుపుకుని తీసుకోవచ్చు..అలాగే.. మునగాకు



పొడిని ఒక కప్పు లేదా రెండు కప్పుల నీటిలో వేసి మరిగించి డికాషన్ లాగా తాగొచ్చు.. దానికి తేనె, నిమ్మరసం కలుపుకుంటే పోషక విలువలు పెరుగుతాయి.మునగాకు పొడిని దోరగా వేయించి, కారప్పొడి లాగా తయారుచేసుకుని రోజూ భోజనాల్లో అన్నంతో పాటు తీసుకోవచ్చు.మునగాకు పొడిని వంటలలో, కూరలలో, ఫ్రైలలో ఉడికేటప్పుడు కూడా వేసుకోవచ్చు.ఇంకా ఆకుల రసం చట్నీ, కషాయం కూడా తీసుకోవచ్చు..నోట్.. ఏమైనా అనారోగ్య సమస్యలుంటే.. ముందుగా ఆరోగ్య నిపుణులను సంప్రదించి.. మునగాకును ఉపయోగించడం మంచిది..

# పచ్చి గుడ్లు తినడం వల్ల ఎక్కువ ప్రోటీన్ లభిస్తుందా? నిపుణులు చెప్పిన షాకింగ్ విషయాలు



పచ్చి గుడ్లు తినడం వల్ల ఎక్కువ ప్రోటీన్లు లభిస్తాయా? లేక వండిన కోడిగుడ్ల వల్ల ఎక్కువ పోషకాలు లభిస్తాయా? అనేది పెద్ద సందేహంగా మారింది. దీని చుట్టూ అనేక అపోహలు కూడా ఉన్నాయి. వండినవే మేలని కొందరు అంటే.. పచ్చివే బెటర్ అని మరికొందరు అంటారు. ఇందులో వాస్తవాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.గుడ్లు పౌష్టికాహారం. అందుకే ఆరోగ్య నిపుణులు, వైద్యులు ప్రతిరోజూ గుడ్లను ఆహారంలో తీసుకోమని చెబుతుంటారు. అధిక ప్రోటీన్లు, విటమిన్లు ఉండటంతో ప్రజలు కూడా అనేక రకాలుగా వండుకుని తింటుంటారు. కొంతమంది ఉడకబెట్టిన కోడిగుడ్లు తింటే.. మరికొందరు ఆమ్లెట్లు, కూరలు వండుకుని తింటూంటారు. అయితే, ఇంకొందరు మాత్రం గుడ్లను పగలగొట్టి పచ్చిగానే తింటారు. పచ్చి గుడ్లు తినడం వల్ల ఎక్కువ ప్రోటీన్లు లభిస్తాయా? లేక వండిన కోడిగుడ్ల వల్ల ఎక్కువ పోషకాలు లభిస్తాయా? అనేది పెద్ద సందేహంగా మారింది. దీని చుట్టూ అనేక అపోహలు కూడా ఉన్నాయి. వండినవే మేలని కొందరు అంటే.. పచ్చివే బెటర్ అని మరికొందరు అంటారు. ఇందులో వాస్తవాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.పచ్చి గుడ్లు తినడం వల్ల ఎక్కువ ప్రోటీన్ లభిస్తుందా?పచ్చి గుడ్లు తినడం వల్ల ఎక్కువ ప్రోటీన్ లభిస్తుందనే భావన నిజం కాదని వైద్యులు వివరిస్తున్నారు. ఆమ్లెట్లు లేదా ఉడికించిన గుడ్లు వంటి వండిన గుడ్లు ఎక్కువ ప్రోటీన్ శోషణకు దోహదం చేస్తాయని మీరు తెలుసుకోవాలి. ఉడికించిన గుడ్లు తినడం వల్ల 90 శాతం వరకు ప్రోటీన్ శోషణ జరుగుతుంది. అయితే పచ్చి గుడ్లు తినడం వల్ల 50 శాతం మాత్రమే ప్రోటీన్ శోషణ జరుగుతుంది.పచ్చి గుడ్ల తినడంతో వచ్చే నష్టాలు వైద్యారోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పచ్చి గుడ్లు తినడం వల్ల ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. దీనివల్ల విరేచనాలు, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. పచ్చి గుడ్లు తినడం వల్ల వికారం, గ్యాస్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. ఇంకా, పచ్చి గుడ్లు బయోటిన్ శోషణను నిరోధిస్తాయి. ఇది జుట్టు రాలడానికి, విటమిన్ లోపానికి దారితీస్తుంది. అందువల్ల మీరు పచ్చి గుడ్లు కాకుండా ఉడికించిన లేదా వండి గుడ్లను మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.ఇక, గుడ్లు ప్రోటీన్ యొక్క అద్భుతమైన మూలం అని అందరికీ తెలిసిందే. అయితే, వాటిలో విటమిన్లు, కొవ్వులు, విటమిన్ డి, విటమిన్ బి 12 కూడా ఉంటాయి. వ్యక్తులు వారి బరువు, వయస్సు ప్రకారం గుడ్లు తినాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇంకా, గుడ్లు వేడి చేసే ప్రభావాన్ని కలిగి ఉంటాయి, కాబట్టి వేసవిలో వాటిని తక్కువగా తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

# అక్రమ నిర్మాణానికి రంగులు...

## పట్టించుకోని టౌన్ ప్లానింగ్

## బాలానగర్ మెయిన్ రోడ్‌పై అక్రమ నిర్మాణం... అధికారుల నిర్లక్ష్యం?



టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు అందకపోతే ఇలా




టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు అందితే ఇలా.

**కూకట్ పల్లి : జనవరి 28 (పీపుల్స్ న్యూస్)**

బాలానగర్ మెయిన్ రోడ్‌లో అక్రమ నిర్మాణం యదేచ్ఛగా కొనసాగుతుంది. ఇంటి నెంబర్ 6-2-100/3, బాలానగర్ చౌరస్తా వద్ద జిహెచ్‌ఎంసి నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జిహెచ్‌ఎంసి సర్కిల్ 53, మూసాపేట పరిధిలోకి వచ్చే ఈ అక్రమ నిర్మాణం పై అధికారుల చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. +o2 రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని ఒక భారీ సెల్లార్, అదనంగా నాలుగు అంతస్తులు నిర్మించి, మొదటి రెండు అంతస్తులను కమర్షియల్ గా తీర్చిదిద్దాడు. అనుమతులకు మించి నిర్మాణాలు సాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా బాలానగర్ చౌరస్తా వంటి రద్దీ ప్రాంతంలో ఈ తరహా అక్రమ నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ప్రమాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని వాపోతున్నారు. ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్లుమూసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు నిర్మాణదారులతో కుమ్మక్కై అడ్డగోలుగా దోచుకుంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా మారుతున్నాయి. ఫలితంగా ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం వాటిల్లుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

### బాలానగర్ మెయిన్ రోడ్‌పై అక్రమ నిర్మాణం... అధికారుల నిర్లక్ష్యం?

బాలానగర్ మెయిన్ రోడ్‌లో మరో అక్రమ నిర్మాణం కలకలం రేపుతోంది. ఇంటి నెంబర్ 6-2-100/3, బాలానగర్ చౌరస్తా వద్ద జిహెచ్‌ఎంసి నిబంధనలను బేఖాతరు చేస్తూ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ



ప్రాంతం జిహెచ్‌ఎంసి సర్కిల్ 53, మూసాపేట పరిధిలోకి వస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా, అనుమతులకు మించి నిర్మాణాలు సాగుతున్నప్పటికీ టౌన్ ప్లానిం గ్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా బాలానగర్ చౌరస్తా వంటి రద్దీ ప్రాంతంలో ఈ తరహా అక్రమ నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమ స్యలు, భద్రతా ప్రమాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని వాపో తున్నారు. ఇలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్లుమూసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు నిర్మాణదారులతో కుమ్మక్కై అడ్డగోలుగా దోచుకుంటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా మారుతున్నాయి. ఫలితంగా ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం వాటిల్లుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

### అక్రమంగా కమర్షియల్ నిర్మాణం...

భారీ సెల్లార్‌తో పాటు నాలుగు అంతస్తులు భద్రతా నిబంధనలు గాలికొదిలి కొనసాగుతున్న పనులు

నగరంలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. బాలానగర్ ప్రాంతంలో తాజాగా వెలుగుచూసిన ఈ నిర్మాణం స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. కమర్షియల్ అవసరాల కోసం భారీ సెల్లార్ నిర్మించి, ముందు, పక్కన భాగంలో షట్టర్లు ఏర్పాటు చేస్తూ, అనుమతులు లేకుండానే నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణం కొనసాగుతున్నట్లు నిర్మించాడు.నిర్మాణానికి అవసరమైన అనుమతులు, భద్రతా ప్రమాణాలు పాటించకుండానే పనులు సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

ముఖ్యంగా సెల్లార్ నిర్మాణం కారణంగా పక్కనే ఉన్న భవనాలకు నష్టం కలిగే ప్రమాదం ఉండటంతో పాటు, ఎలాంటి సేఫ్టీ చర్యలు లేకుండా పనులు జరగడం వల్ల కార్మికులు, ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రద్దీగా ఉండే కమర్షియల్ ఏరియాలో ఈ తరహా అక్రమ నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్యలు, అగ్ని ప్రమాదాలు, భవిష్యత్‌లో నిర్మాణ కూల్చివేతల వంటి ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

### అక్రమ నిర్మాణానికి రంగుల పూత.. అధికారుల కంటికి మాయ?

నగరంలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. అనుమతులు లేకుండా లేదా అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టి, వాటిని అధికారుల నుంచి తప్పించుకునేందుకు చకచకా పెయింటింగ్ పనులు చేపడుతున్నారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలోని బాలానగర్ లో జరుగుతున్న ఈ నిర్మాణం కూడా ఈ కోవెలకే వస్తుంది. నిర్మాణం పూర్తి అయినట్లు చూపించేందుకు భవనాలకు రంగుల పూత వేయడంతో పాటు అద్దె బోర్డు లు కూడా ఏర్పాటు చేసి, చట్టబద్ధమైన నిర్మాణంలా ముసుగు వేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే అంతస్తుల మీద అంతస్తులు కడుతూ, చివరి దశలో హడావుడిగా పెయింటింగ్ పనులు పూర్తి చేస్తున్నారు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులు గమనించేలోపే భవనాలు అద్దెలకు వెళ్లిపోతున్న పరిస్థితి ఏర్పడుతోంది. అక్రమ నిర్మాణం గుర్తించినా, “భవనం ఇప్పటికే వినియోగంలో ఉంది” అన్న కారణంతో చర్యలు ఆలస్యమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అక్రమ భవనాలు భద్రతా ప్రమాణాలను పాటించకపోవడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. అగ్నిమాపక నిబంధనలు, పార్కింగ్ సదుపాయాలు, సెట్‌బ్యాక్‌లు లాంటి కీలక అంశాలు పూర్తిగా విస్మరించబడుతున్నాయి. అయినా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో కఠినంగా వ్యవహరించకపోవడంతో అక్రమ నిర్మాణదారులు ధైర్యం తెచ్చుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు రంగుల పెయింటింగ్ మాత్రమే కాదు, అధికారుల నిర్లక్ష్యం కూడా కారణమని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు కఠిన చర్యలు తీసుకుని, అక్రమ భవనాలను గుర్తించి వెంటనే సీజ్ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# అవినీతి కట్టడితో ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తున్నాం



**న్యూ ఢిల్లీ, జనవరి 28:** 2026 పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి.. దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోంది. వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్?తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉంది' అని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు.ఇంకా రాష్ట్రపతి తన ప్రసంగంలో ఏమన్నారంటే.. 'అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్?తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్?లో రైతుకు అధిక ప్రాధాన్యత' ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు.'గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్? జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్?పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్?ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్?ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు'. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

# అజిత్ పవార్ ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారు: కిషన్‌రెడ్డి



**ఢిల్లీ, జనవరి 28 :** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎంతో ఖ్యాతి గడించారని కీర్తించారు. అజిత్ పవార్ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి, రాజకీయాల్లో రాణిస్తూ.. డిప్యూటీ సీఎం స్థాయికి అజిత్ పవార్ ఎదిగారని కీర్తించారు. మహారాష్ట్రకు సుదీర్ఘకాలం డిప్యూటీ సీఎంగా పనిచేశారని కొనియాడారు. మహారాష్ట్ర గ్రామీణ ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్ర ప్రాంతంపై పట్టు సాధించి.. తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు.అజిత్ పవార్ మృతిపై రామచందర్ రావు దిగ్భ్రాంతి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించారని తెలిసి చాలా బాధపడుతున్నానని అన్నారు. పవార్ లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం తీరని లోటని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

# సంజయ్ గాంధీ నుంచి అజిత్ పవార్ వరకు ఆకాశంలో ప్రమాదాలు రాజకీయ విషాదాలు



**మహారాష్ట్ర :** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ బుధవారం ఉదయం బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు. ఉదయం 8:45 గంటల ప్రాంతంలో పవార్, అతని బృందం ప్రయాణిస్తున్న విమానం బారామతిలో అత్యవసరంగా ల్యాండ్ కావడానికి ప్రయత్నించినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఇంతకు ముందు కూడా పలువురు రాజకీయ నాయకులు విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. వారిని మరోసారి తలుచుకుందాం.విజయ్ రూపానీ – 2025 గతేడాది అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం కూలిపోయిన ఘటనలో మరణించిన వారిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. 68 ఏళ్ల రూపానీ యూకేలోని తన కుటుంబాన్ని కలవడం కోసం ఆ విమానం ఎక్కారు దోర్జీ ఖండు – 2011అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండు ఏప్రిల్ 30, 2011న హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. చైనా సరిహద్దుకు సమీపంలోని మారుమూల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఐదు రోజుల తర్వాత శిథిలాలను గుర్తించారు.వై.ఎస్. రాజశేఖర రెడ్డి – 2009ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి సెప్టెంబర్ 2, 2009న నల్లమల కొండలలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. విస్తృతంగా గాలించడంతో ఒకరోజు తర్వాత ఆయన మృతదేహం లభ్యమైంది.జిందాల్, సురేందర్ సింగ్ – 2005పారిశ్రామికవేత్త, హర్యానా విద్యుత్ మంత్రి ఓపీ జిందాల్, మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ కుమారుడు, మాజీ కేంద్ర మంత్రి సురేందర్ సింగ్ మార్చి 31, 2005న ఉత్తరప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.లోక్‌సభ స్పీకర్, టీడీపీ నాయకుడు జీఎంసీ బాలయోగి మార్చి 3, 2002న ఆంధ్రప్రదేశ్?లోని పశ్చిమ గోదావరి జిల్లాలో హెలికాప్టర్ కూలిపోవడంతో మరణించారు. యాంత్రిక లోపం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు తేల్చారు. మాధవరావు సింధియా – 2001గ్వాలియర్ రాజ కుటుంబ సభ్యుడు, ప్రముఖ జాతీయ నాయకుడు మాధవరావు సింధియా సెప్టెంబర్ 30, 2001న ఉత్తరప్రదేశ్?లోని మెయిన్?పురి జిల్లాలో తన చార్టర్డ్ విమానం కూలిపోవడంతో మరణించారు. కాన్పూర్?లో ఒక ర్యాలీలో ప్రసంగించడానికి ఆయన వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. సంజయ్ గాంధీ – 1980ఇందిరా గాంధీ కుమారుడు, జాతీయ రాజకీయాల్లో కీలక నాయకుడిగా చెలామణి అయిన సంజయ్ గాంధీ జూన్ 23, 1980న తాను నడుపుతున్న రెండు సీట్ల విమానం కూలిపోవడంతో మరణించారు. ఢిల్లీలోని సఫ్దర్?జంగ్ విమానాశ్రయం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.గుర్నామ్ సింగ్ – 1973పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి గుర్నామ్ సింగ్ మే 31, 1973న ఢిల్లీలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు.బల్వంత్ రాయ్ మెహతా – 1965గుజరాత్ రెండో ముఖ్యమంత్రి అయిన బల్వంత్ రాయ్ మెహతా 1965 ఇండో–పాకిస్థాన్ యుద్ధ సమయంలో మరణించారు. సరిహద్దు సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న పౌర విమానాన్ని పాక్ వైమానిక దళం పొరపాటున యుద్ధ విమానంగా భావించి పేల్చేసింది.

# రూ.87 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ డేటా చోరీ మాజీ టెకీపై కేసు




**బెంగళూరు:** సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేసిన ఐటీ ఇంజినీర్ రూ.87 కోట్ల విలువైన సాఫ్ట్?వేర్ డేటా చోరీ చేశాడు. సాఫ్ట్‌వేర్ సోర్స్ కోడ్‌ను దొంగిలించాడు. ఈ నేపథ్యంలో ఆ టెకీని ఉద్యోగం నుంచి ఆ కంపెనీ తొలగించింది. ఆ తర్వాత ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. అమేడియస్ సాఫ్ట్‌వేర్ ల్యాబ్స్ ఇండియా (పి) లిమిటెడ్ కంపెనీలో 2020 ఫిబ్రవరి 1 నుంచి ఆశుతోష్ నిగమ్ సీనియర్ మేనేజర్ రీసెర్చ్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నాడు.కాగా, 2025 అక్టోబర్ 11న ఆశుతోష్ నిగమ్ కంపెనీకి చెందిన సాఫ్ట్‌వేర్‌తో పాటు సోర్స్ కోడ్?ను వ్యక్తిగత ఇమెయిల్ ఖాతా నుంచి బయటకు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు ఆ సంస్థ ఆరోపించింది. అంతర్గత దర్యాప్తు, ఫుటేజ్, నివేదికలతో అతడ్ని నిలదీయగా సోర్స్ కోడ్?ను దొంగిలించినట్లు అంగీకరించాడని తెలిసింది. దీంతో గత ఏడాది డిసెంబర్ 3న ఉద్యోగం నుంచి తొలగించినట్లు పేర్కొంది.మరోవైపు టెకీ ఆశుతోష్ నిగమ్ చోరీ చేసిన సాఫ్ట్‌వేర్, సోర్స్ కోడ్? విలువ 8,000,000 యూరోలు (సుమారు రూ.87 కోట్లు) అని ఆ ఐటీ సంస్థ తెలిపింది. దీని వల్ల కంపెనీ మేధో సంపత్తి హక్కులకు భంగం కలగడమే కాకుండా, కంపెనీకి తీవ్రమైన వ్యాపార నష్టం, హాని జరిగినట్లు ఆరోపించింది. జనవరి 23న వైట్‌ఫీల్డ్ సీఈఎన్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఆశుతోష్ నిగమ్‌పై ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అజిత్ పవార్ మహారాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారు



**ఢిల్లీ, జనవరి 28 :** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించారని తెలిపారు. రాష్ట్రంలో విషాద వాతావరణం నెలకుందని పేర్కొన్నారు. పవార్ లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం తీరని లోటని చెప్పుకొచ్చారు. వ్యక్తిగత జీవితంలో ఆయన తనకు మంచి స్నేహితుడని ప్రస్తావించారు. మహారాష్ట్ర అభివృద్ధికి ఆయన కృషి చేస్తున్న తరుణంలో ఆయన అకాల మరణం తీరని లోటని తెలిపారు.పవార్ కుటుంబానికి తాము అండగా ఉంటామని అన్నారు. మరి కాసేపట్లో బారామతి మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్ నాథ్ షిండే వెళ్లనున్నారు.అజిత్ పవర్ గొప్ప వ్యక్తి: ఆశిష్ శెలర్మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్? మృతిపై మహారాష్ట్ర మంత్రి, బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జ్ ఆశిష్ షెలార్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజిత్ పవార్? సేవలను కొనియాడారు. అనంతరం మీడియాతో ఆశిష్ షెలార్ మాట్లాడారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవర్ గొప్ప వ్యక్తి అని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో అంచెలఅంచెలుగా ఎదిగారని తెలిపారు. అలాంటి వ్యక్తి అకస్మాత్తుగా హఠాన్మరణం చెందడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ఆయన నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి అని కీర్తించారు. కరోనా సమయంలో అజిత్ పవార్ చేసిన సేవలు మరువలేనివని ప్రశంసించారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ ప్రత్యేకమైన ముద్ర వేశారని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 6గంటల నుంచే ఆయన ప్రజల కోసం అందుబాటులో ఉండే వారని ప్రశంసించారు. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడిగా అజిత్ పవార్ ఉన్నారని తెలిపారు. అజిత్ పవర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఆ పరమేశ్వరుడు ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉండి ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నానని ఆశిష్ షెలార్ పేర్కొన్నారు.

# మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , అజిత్ పవార్ వర్గం ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న



**మహారాష్ట్ర :** విమానం కూలిపోయిన ఘటనపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ స్పందించింది. ల్యాండింగ్ సమయంలో రన్‌వేను గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొన్నది.మొదటిసారి రన్‌వేపై విమానం ల్యాండింగ్‌కు పైలట్ ప్రయత్నించారని, కానీ సరిగ్గా కనిపించకపోవడంతో గాల్లోనే చక్కర్లు కొట్టారని డీజీసీఏ తెలిపింది. రెండోసారి ల్యాండింగ్?కు ప్రయత్నించే ముందు గో అరౌండ్ పాటించడాన్ని బట్టి రన్‌వే సరిగ్గా కనిపించలేదనే విషయం స్పష్టమవుతోందని పేర్కొన్నది. ల్యాండింగ్? సమయంలో పైలట్ల నుంచి ఆపదలో ఉన్నామని తెలియజేసే ఎలాంటి మేడే కాల్స్ రాలేదని డీజీసీఏ విషయం వెల్లడించింది.కాగా మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్?తో పాటు మరో నలుగురు మృతిచెందారు.

# అజిత్ పవార్ మృతిలో కుట్రకోణం మమత సంచలన వ్యాఖ్యలు



**కోల్‌కతా:** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ ప్రాణాలు కోల్పోయిన ఘటనపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. అజిత్ మృతిలో కుట్రకోణం ఉందనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దేశంలో రాజకీయ నాయకుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ఈ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.అజిత్ మృతి చెందిన వార్త తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని మీడియాతో మాట్లాడుతూ మమతా బెనర్జీ అన్నారు. బీజేపీని వీడాలని ఆయన ఆలోచిస్తున్నారని ఇటీవల జరిగిన ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, రాజకీయ నాయకులకు సైతం భద్రత లేకుండా పోతోందన్నారు. ఈ ఘటన అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో మాత్రమే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానం మీద మాత్రమే తమకు నమ్మకం ఉందని, మరో ఇతర దర్యాప్తు సంస్థలపైన విశ్వాసం లేదని, దర్యాప్తు సంస్థలు తమ స్వేచ్ఛ కోల్పోయాయని ఆరోపించారు.కాగా, బారామతి విమాన ప్రమాదంపై విచారణ జరిపించాలని పలువురు రాజకీయ నేతలు సైతం డిమాండ్ చేశారు. అజిత్ పవార్ మృతికి సంతాపం తెలుపుతూ ఇందుకు దారితీసిన ప్రమాద ఘటనపై పారదర్శకమైన దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, వంచిత్ బహుజన్ అఘాడి నేత ప్రకాష్ అంబేద్కర్ తదితరులు కోరారు.

# అజిత్ పవార్ విమాన ప్రమాదానికి కారణం ఇదే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన



**మహారాష్ట్ర :** ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ విమాన ప్రమాద మృతిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన మహారాష్ట్రకు పూడ్చలేని నష్టమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా.. జవాబుదారీతనంతో దర్యాప్తు జరిపిస్తుందని రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పౌర విమానయాన శాఖ, డీజీసీఏ అధికారులతో కలిసి ప్రమాదం జరిగిన స్థలానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు బయలుదేరారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం 8:48 గంటలకు బారామతి విమానాశ్రయం వద్ద విమానం ల్యాండింగ్ అయ్యే సమయంలో వెలుతురు (దృశ్యమానత) చాలా తక్కువగా ఉందని.. ఇదే విమానం ప్రమాదానికి గురి కావడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోందని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆ విమాన పైలట్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) మధ్య జరిగిన సంభాషణను.. విమానం కూలిపోయే ముందు జరిగిన క్రమాన్ని ఆయన వివరించారు.మొదటి ప్రయత్నంలో భాగంగా విమానం బారామతి ఎయిర్‌పోర్టులో దిగడానికి ముందుగా రన్‌వే కనిపిస్తుందా అని పైలట్?ను ఏటీసీ అడిగిందని.. అయితే రన్‌వే కనిపించడం లేదని పైలట్ సమాధానం ఇవ్వడంతో. గో అరౌంట్ కాల్ వచ్చినట్లు తెలిపారు.

# యూజీసీ కొత్త రూల్స్‌పై రగడ- జనరల్ కేటగిరీ విద్యార్థుల నిరసనలు

**బిహార్ :** రూల్స్‌లో ఏముందిఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ భావనను పెంపొందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన కొత్త రూల్‌పై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఈ నిబంధనలను వ్యతిరేకిస్తూ బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్ సహా పలు రాష్ట్రాల్లో జనరల్ కేటగిరీల విద్యార్థులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జనరల్ కేటగిరీల విద్యార్థులను అభద్రతా భావానికి గురిచేసేలా ఈ రూల్స్ ఉన్నాయని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల్లాగే ఓబీసీ స్టూడెంట్స్?కు కూడా వివక్ష నుంచి రక్షణ కల్పించేలా నిబంధనల్లో సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంతకీ యూజీసీ ఇప్పుడు కొత్త రూల్స్?ను ఎందుకు తెచ్చింది ఆ నిబంధనల్లో ఏయే అంశాలను ప్రస్తావించారు జనరల్ కేటగిరీల విద్యార్థులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు రాజకీయ నేతలు, విద్యావేత్తలు, విద్యార్థులు ఏమంటున్నారు? ఈ కథనంలో చూద్దాం.రూల్స్ కఠినతరం : యూజీసీ నోటిఫికేషన్‌సమానత్వ భావనను పెంపొందించే నిబంధనలను దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో అమలు చేయడం ఇదే తొలిసారేం కాదు. ఇంతకుముందు వరకు '2012 యూజీసీ ఫ్రేమ్ వర్క్'లోని రూల్స్‌ను అన్ని యూనివర్సిటీలు, కాలేజీలు అమలుచేసేవి. అయితే తాజాగా ఈ నిబంధనలను యూజీసీ కఠినతరం చేసింది. ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వాన్ని పెంపొందించే రూల్స్‌లో ఈ మేరకు పలు కీలక సవరణలు చేసి, 2026 జనవరి 13న అధికారిక నోటిఫికేషన్?ను విడుదల చేసింది. వర్సిటీలు, కాలేజీల పరిధిలో కులపరమైన వివక్ష చూపడాన్ని నిలువరించడం, అందరికీ సమాన అవకాశాలను కల్పించడం దీని ప్రధాన లక్ష్యమని యూజీసీ వెల్లడించింది. 2012 యూజీసీ ఫ్రేమ్?వర్క్ స్థానంలో కొత్త రూల్స్?ను అమల్లోకి తెచ్చామని తెలిపింది.

# బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగు తోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ-భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది. ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా



తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్-ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూ రోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, డిజటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది. విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. బిస్కట్లు, పాస్తా, చాకోలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల బెడద నుంచి ఉపశమనానికి ఈ ఒప్పందం కీలకం కానుందనడంలో సందేహం లేదు.

## పట్టపగ్గాలు లేని బంగారం వెండి ధరలు

రూ.3,220 మేర పెరిగిన బంగారం
పదివేలు పెగిని 4లక్షలకు చేరిన వెండి
ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ

ముంబై,జనవరి28(ఆర్ఎన్ఎ): బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. పరుగు ఆపకుండా ముందుకు సాగుతున్నాయి. బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి కిలోకు రూ.10 వేల మేర పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,65,170కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 మేర పెరిగి రూ. 1,51,400కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,65,300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,51,550కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే కిలోకు పది వేల రూపాయల మేర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,00కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో కేవలం 30 డాలర్లు ఉన్న ఔన్సు వెండి ధర.. 2026 జనవరి నాటికి 115 డాలర్లు దాటేసి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం 12 నెలల్లోనే 270 శాతానికి పైగా పెరగటం సామాన్యమైన విషయం కాదు. అయితే ఈ పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి? ఇది నిజమైన డిమాండా లేక కేవలం తాత్కాలిక బుడగనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడంతో ధరలు పరుగులు తీస్తున్నాయని అంటున్నారు. వెండి విడిగా మైనింగ్ అయ్యే లోహం కాదు. ఇది జింక్ వంటి ఇతర లోహాలను తవ్వి తీసేటప్పుడు బై-ప్రొడక్ట్‌గా వస్తుంది. అందుకే డిమాండ్ పెరిగినంత వేగంగా సరఫరాను పెంచడం సాధ్యం కాదు. వెండిపై కేవలం పారిశ్రామిక డిమాండ్ మాత్రమే కాదు.. ఇన్వెస్టర్ల నుంచి వచ్చే 'ఇన్వెస్ట్‌మెంట్ డిమాండ్' కూడా ధరలను ఆకాశానికి చేర్చుతోంది. నవంబర్ 2025 నాటి 'సిల్వర్ ఇన్‌స్టిట్యూట్' నివేదిక ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టింది. పారిశ్రామిక వినియోగదారుల నుంచి వెండి డిమాండ్ 4 శాతం తగ్గిందని ప్రముఖ ఆర్థిక నిపుణులు గుర్తుచేశారు. కానీ.. మరోపక్క ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్కెట్‌లో డిమాండ్ ఏకంగా 225 శాతం పెరిగింది. అంటే ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీలో మెజారిటీ వాటా పెట్టుబడిదారులదే అది పారిశ్రామిక డిమాండ్ కంటే ఎక్కువని గుర్తించాలి. అంటే పరిశ్రమల కంటే రిటైల్ ఇన్వెస్టర్ల వల్లే సిల్వర్ రేట్ల బబుల్ క్రియేట్ అయ్యింది. వాస్తవానికి ఇన్వెస్టర్లు వెండి ఈటీఎఫ్-లను కొను గోలు చేసినప్పుడు.. వెనుక ఉన్న ఫండ్ హౌస్‌లు భౌతికంగా వెండిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇది ధరలను మరింత పెంచుతోందన్నమాట. ఇదంతా ఫోమో వల్ల క్రియేట్ అయిన అనవరసరపు రేట్ల ర్యాలీ అని నిపుణులు తేల్చి చెబుతున్నారు. వెండి ధరలు పెరుగుతున్నాయని ఇప్పుడు కొత్తగా పెట్టుబడులు పెట్టేవారిని హెచ్చరించారు. వెండికి ఒక భయంకరమైన చరిత్ర ఉందని.. గతంలో ధరలు పడిపోయినప్పుడు దాదాపు 80-90 శాతం విలువను కోల్పోయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం షార్ట్-సెల్లర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి చేసే ప్రయత్నాలు ధరలను పైపైకి నెడుతున్నాయని హెచ్చరించారు. వెండి ధరలు ప్రస్తుతం ఒక మ్యాడ్నెస్ స్థితిలో ఉన్నాయని చెప్పవచ్చు. పారిశ్రామిక అవసరాల కంటే పెట్టుబడిదారుల అత్యుత్సాహమే ధరలను నడిపిస్తోంది. కాబట్టి ఈ దశలో వెండిని కొత్తగా కొనడం కంటే, మార్కెట్ గమనాన్ని పరిశీలిస్తూ జాగ్రత్తగా ఉండటమే ఉత్తమం. ఒకవేళ ఇన్వెస్ట్ చేయాలనుకుంటే మీ రిస్క్ ఆధారంగా ఎంత వరకూ నష్టాన్ని తట్టుకోగలరో గమనించి లెక్కలు వేసుకుని ముందుకెళ్లాలని నిపుణులు చెబుతున్నారు.










## నేడు భీష్మ ఏకాదశి

విష్ణు సహస్రనామాలు బోధించిన శుభదినం

తిరుమల,జనవరి28(ఆర్ఎన్ఎ): మాఘ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశినే జయ ఏకాదశి అని పిలుస్తారు. గురువారం నాడు భీష్మ ఏకాదశి. ఇదే రోజున రవి యోగం కూడా ఏర్పడుతోంది. ఈశుభ దినాన గంగానదిలో స్నానం చేయడం శుభప్రదంగా భావిస్తారు. అంతేకాకుండా రోజంతా ఉపవాసం ఉండి శ్రీహరిని పూజించడం వల్ల మేలు జరుగుతుంది. ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల కష్టాలు, చింతలన్నీ తీరిపోతాయి. భీష్మ ఏకాదశి లేదా జయ ఏకాదశి అనేది హిందు సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన ఏకాదశి తిథి. అంపశయ్యపై ఉన్న భీష్ముడు ఈరోజున కృష్ణుడుని స్తుతించి మోక్షం పొందడం వల్ల దీనికి భీష్మ ఏకాదశి అని పేరు. భీష్మపితామహుడు ఇదే రోజున పాండవులకు చేసిన మహోపదేశం శ్రీ విష్ణు సహస్ర నామం. కాబట్టి ఈ భీష్మ ఏకాదశి తిథి రోజే శ్రీ విష్ణు సహస్రనామం జయంతిని కూడా జరుపుకుంటారు. అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుడు ఈ ఏకాదశి రోజున పాండవులకు శ్రీ విష్ణు సహస్రనామం అందించాడని పురాణ ప్రతీతి. అలాగే భీష్మ పితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో తన ప్రాణాలను వదిలి మోక్షం పొందిన రోజు కాబట్టి దీనిని భీష్మ ఏకాదశి అంటారు. ఇది ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుంది. దీనిని అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ రోజునే ఏకాదశి వ్రతం ఆచరించడం, శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవిని పూజించడం చేయాలి. భారత సంగ్రామం పూర్తి అయిన తర్వాత భీష్మపితామహుడు అంపశయ్యపైనే ఉండి పొయ్యాడు. ఎక్కడి వాళ్ళు వారి వారి రాజ్యాలకు వెళ్ళి పోయారు. సుమారు నెల రోజులు గడిచాయి, పాండవులు శ్రీకృష్ణుడు సల్లాపాలు ఆడుకొనే ఒక సమయంలో ఒక నాడు హటాత్తుగా శ్రీకృష్ణుడు పాండవులతో మాట్లాడుతూ ఆగిపోయాడు. పాండవులకు గాబరా వేసింది. ఏమైంది అని శ్రీకృష్ణుడిని అడిగారు. శ్రీకృష్ణుడు వారికి సమాధానం చెబుతూ 'మాంధ్యాతి భగవాన్ భీష్మః తపోమే తద్గతం మనః' కురుక్షేత్రంలో అంపశయ్యపై పవళించి ఉన్న భీష్మపితామహుడు నన్ను స్మరించు కుంటున్నాడు. అందుకే నామనస్సు అక్కడికి వెళ్ళి పోయింది. 'హే పాండవులారా! బయలుదేరండి, భీష్ముడి దగ్గరికి. ఎందుకంటే భీష్ముడు ఆస్తికాగ్రేసరుడు, ధర్మాలను అవపోశణం పట్టినవాడు. శాస్త్రాలను పూర్తిగా ఆకలింపు చేసిన మహనీయుడు. మానవాళి తరించడానికి కావల్సిన మార్గాలను స్పష్టంగా తెలిసిన మహనీయుడు. సులభంగా జీవకోటిని తరింపజేయడం ఎట్లానో అవగతం చేసుకొన్న మహనీయుడు. ధర్మ విషయంలో ఏ సంశయాలు ఉన్నా ప్రామాణికంగా తీర్చగలిగిన ఏకైక మహానుభావుడు. ఆయన దేహం నుండి నిష్క్రమించే సమయం ఆసన్నమవుతుంది. ఆయన అస్తమిస్తే లోకంలో ధర్మ సంశయాలని తీర్చే వ్యక్తులు ఎవ్వరూ ఉండరు. అందుకే సూక్ష్మ విషయాలను తెలుసుకుందురు రండి' అని భీష్మ పితామహుడి వద్దకు తీసుకు వచ్చాడు. భీష్ముడు సుమారు నెలన్నర నుండి అంపశయ్యపైనే ఉన్నాడు. స్వచ్ఛంద మరణం తెచ్చుకోగలడు, కాని ఆయన ఇన్ని బాధలు భరిస్తూ ఉండిపొయ్యాడు. ఉత్తరాయణం వరకు ఉండాలి అని అనుకున్నాడు. ఒక ఏకాదశి నాడు దేహం నుండి నిష్క్రమించాలని భగవంతుడిని తలచుకుంటున్నాడు. మనస్సులో శ్రీకృష్ణుడిని సాక్షాత్కరించు కోగలిగేవాడు ఆయన. తన హృదయ మందిరంలోనే శ్రీకృష్ణుడితో మాట్లాడగలిగే వాడు ఆయన. భీష్ముడు తనకి 'మాతా పితా భ్రాతా నివాసః శరణం సుహ్రుత్ గతిః గమ్యం సర్వం నారాయణః' అని అనుకున్న మహనీయుడు. ఆయనకు సర్వం శ్రీకృష్ణుడే అని విశ్వసించేవాడు. అందుకు ఆయన ఏనాడు మరణించినా భగవంతుడి సాయిజ్యం కలగక మానదు. చేసిన ప్రతి దోషం శరీరం పైనే రాసి ఉంటుందట! అది తొలగితే తప్ప సద్గతి ఏర్పడదట. ఏ దోషం చేసాడాయన ? ద్రౌపతికి సభామధ్యంలో అవమానం జరుగుతుంటే ఏం చేయలేక పోయాడు. భగవత్ భక్తురాలికి అవమానం జరుగుతుంటే చూస్తు కూర్చుండి పోయాడు. ద్రౌపతికి శ్రీకృష్ణుడంటే అత్యంత ప్రేమ. తన గురువు వసిష్ఠులవారు చెప్పారట 'మహత్యాపది సంప్రాప్తే స్మర్తవ్యః భగవాన్ హరిః' హే ద్రౌపతి! ఇత్రులు ఎవ్వరు తొలగించని ఆపద వచ్చినప్పుడు శ్రీహరిని స్మరించుకో అని. భీష్మ పితామహుడు ఆనాడు ధర్మరాజుకు తలెత్తిన సందేహాలను తీరుస్తుంటే, ప్రక్కనే ఉన్న ద్రౌపతి నవ్వుతూ 'తాతా! ఆనాడు నాకు అవమానం జరుగుంటే ఏమైయ్యాయి ధర్మాలు' అని అడిగిందట. అందుకు భీష్ముడు 'అవును ద్రౌపతి! నా దేహం దుర్యోదనుడి ఉప్పు తిన్నది, నా ఆధీనంలో లేదు. నాకు తెలుసు నీకు అవమానం జరుగుతుందని, కానీ నా దేహం నా మాట వినలేదు. అంతటి ఘోర పాపం చేసాను కనక, ఆ పాప ప్రక్షాళన కోసం ఇన్నాల్లూ అంపశయ్యపై పడి ఉన్నాను'అని చెప్పాడు. శ్రీకృష్ణుడు వరం ఇచ్చి, భీష్ముడి ద్వారా ధర్మ సారాన్ని పాండవులకు ఉపదేశం చేయించాడు. భగవద్గీత శ్రీకృష్ణుడు నేరుగా చెప్పాడు, శ్రీవిష్ణు సహస్రనామాల్ని భీష్ముడి ద్వారా చెప్పించాడు. అందుకే శ్రీవిష్ణు సహస్రనామాల వల్ల సులభంగా తరించ వీలు ఉంది. ముఖ్యంగా విష్ణు సహస్ర నామ జపం, ధ్యానం వల్ల భయం తొలగుతుంది, శుభం కలుగుతుంది.



గురువారం,
జనవరి 29, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఇటుక బట్టిలో మగ్గుతున్న బాల్యం

- నిబంధనలకు విరుద్ధంగా బట్టీల నిర్వహణ
- బట్టీల్లో పనిచేసే వారిలో పెద్ద మొత్తాన మైనర్ లే
- అవగాహన కల్పించిన మారని వ్యాపారుల తీరు
- మామూల మత్తులో సంబంధిత శాఖల మండల అధికారులు





**పరిగి జనవరి 29 :** ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల కార్మికులు చదువుకోవాల్సిన పిల్లలతో రాత్రింబవళ్లు పనిచేయిస్తూ కాసులు దండుకుంటున్నా వ్యాపా రులు, నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తూ.. ఒడిస్సా, బీహార్, ఇతర రాష్ట్రాల నుండి కూలీలను రప్పించి చిన్నపిల్లలను సైతం వదలకుండా తల్లిదండ్రులతో పాటు మట్టి తొక్కించడం ఇటుకలు తయారు చేయడం మొయ్యడం పేరు వడం వంటి పనులు మైనర్ పిల్లలతో చేయిస్తూ కాసులు దండు కుంటున్నారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, మండలం అంతారం గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలకు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్ట రీతిలో ఇటుక బట్టిలు నిర్వహిస్తూ...ప్రభుత్వ ఆదాయానికి తూట్లు పొడుస్తున్నారు. పుట్టగొడుగుల బట్టీలు ఏర్పాటు చేస్తూ..అంతా మా ఇష్టం అన్నట్టు వ్యవహరిస్తున్నారు. మట్టిని తవ్వాలంటే భూగర్భ శాఖ, గ్రామ పంచాయతీ అనుమలు ఉండాలి. కానీ అవేవి లేకుండానే ప్రభుత్వ పొలాలు, గుట్టలలో, అటవీ ప్రాంతంలోని మట్టిని తవ్వి ఇటుకలు తయారు చేస్తున్నారు. కుప్పలు తెప్పలుగా ఇటుక బట్టీలు వెలుస్తున్న ఏ ఒక్క బట్టికి సరైన అనుమతులు లేనట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు వ్యాపారులు, బట్టీల నిర్వాణ కొరకు సంబంధిత అన్ని శాఖల మండల అధికారులకు ముడుపులు, ఇస్తున్నాం అంటూ వ్యాపారాలు చెప్పకనే చెప్తున్నారు. అందుకే అధికారులు సైతం త నకేం పట్టనట్టు వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావి స్తుంది.

**- నిబంధనలకు విరుద్ధంగా బట్టీల నిర్వహణ**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల నిర్వహణ చేయాలంటే గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖ, ఫారెస్ట్ తదితర శాఖల ద్వారా అనుమతులు పొందాలి. ప్రజా నివాస ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో పంట పొలాలకు కనీసం వంద మీటర్ల దూరంలో, ప్రధాన రహదారికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ బట్టీల నిర్వహణ కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా ఎటువంటి నియమాలు పాటించకుండా జనావాసాల మధ్య బట్టీలు ఏర్పాటు చేయడంతో దాని నుంచి వచ్చే కాలుష్యం వలన చాలా ఇబ్బందులు తలెత్తడంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

**- బట్టీల్లో మగ్గుతున్న బాల్యం..**

6 నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలంతా విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలో ఉండాలి. కానీ ఇటుకలు తయారు చేసే కార్మికుల పిల్లలు మట్టిలోనే మగ్గుతోంది. తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా మట్టి పనిలోనే నిమగ్నమయ్యారు. విద్యాశాఖ, కార్మిక శాఖ అధికారుల పట్టింపు లేని తనంతో వారి బాల్యం బుగ్గి పాలు అవుతుందని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థ, నిర్మూలనపై ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రకాలుగా అవగాహన కల్పించినా వ్యాపారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. బాల కార్మికులతో పని చేయడం నేరం కదా అని ఇటుక బట్టీల వ్యాపారులను ప్రశ్నించగా పిల్లలకు సెలవులు ఉన్నాయి కదా అందుకే పిల్లలు పని చేస్తున్నారని సమాధానం ఇవ్వడం గమనార్హం.

**- అధికారుల చర్యలేవి**

ఆయా మండల కేంద్రాలకు కూతవేటు దూరంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నా బట్టీలపై దాడులు చేసి చర్య లు తీసుకోవాల్సిన అధికారులు వారికి వచ్చే మామూళ్లతో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఇప్ప టికైనా జిల్లా అధికారులు స్పందించి ఇట్టి అక్రమ ఇటుక బట్టీల వ్యా పారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ప్రేమకు అడ్డొస్తున్నారని తల్లిదండ్రులను హత్య చేసిన కన్న కూతురు



**వికారాబాద్ జనవరి 29 :** ఇన్స్టాగ్రామ్‌లో పరిచయమైన యువకుడితో కులాంతర ప్రేమ వివాహానికి అడ్డొస్తున్నారని కని పెంచిన తల్లిదండ్రులనే హత్య చేసిన కన్న కూతురు, ఈ ఘటన వికారాబాద్ జిల్లాలో కలకలం రేపింది. ఈ కేసుకు సంబంధించి మీడియా సమావేశంలో డిఎస్పి తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బంటారం మండలం యాచారం గ్రామనికి చెందిన నిందితురాలు నక్కల సురేఖ, అనే యువతి ప్రేమ వివాహానికి తల్లిదండ్రులు అడ్డొస్తున్నారనే కోపంతో. తీవ్ర ఆగ్రహానికి గురైన యువతి, ఎలాగైనా. తల్లిదండ్రులను అంతమొందించాలని పథకం వేసి ఈ క్రమంలో ఆమె తల్లిదండ్రులకు అనస్థీషియా ఇంజెక్షన్ ను ఓవర్ డోస్ ఇచ్చి ప్రాణాలు తీసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. మొదట నిందితురాలు, తన అన్నకు ఫోన్ చేసి నాన్నకు గుండెపోటు వచ్చి మరణించాడు అది చూసి తట్టుకోలేక తల్లి కూడా మరణించినట్టు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న బంటారం ఎస్సై, ధారూర్, సిఐ, తో కలిసి అన్ని కోణాల్లో విచారించగా అనుమానస్పదంగా ఇంట్లో రెండు ఇంజక్షన్లు లభించగా వాటిని స్వాధీనం చేసుకొని వెంటనే యువతిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్టు పోలీసులు తెలిపారు. వెంటనే నిందితురాలుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్టు వికారాబాద్ డిఎస్పి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీతోనే చెంచుల అభివృద్ధి

## పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి





**కుల్కచర్ల జనవరి 29:** కాంగ్రెస్ పార్టీతోనే చెంచుల కుటుంబాలు అభివృద్ధి చెందాయని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని సాల్విడ్ గ్రామంలో బుధవారం చెంచులకు 12 బోర్లకు అధికారులతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో గరీబ్ ఆటో నినాదంతో చెంచులకు దున్నుకునేందుకు భూములు, నివసించేందుకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే చెంచు కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందాయని వారు తెలిపారు.చెంచుల సంక్షేమం జీవనోపాధి మెరుగుదలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మనో హర్ చక్రవర్తి, మండల అభి వృద్ధి అధికారి రామకృష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు బొలుసని భీంరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనే యులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, సాల్వేడు సర్పంచి అంజిలమ్మ, ఘనపూర్ సర్పంచ్ రవి నాయక్, దీప్లా నాయక్ తండా సర్పంచ్ అంజలి, చెంచు కుటుం బాల సభ్యులు
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి ఆర్థిక సహాయం



**పరిగి జనవరి 29 :** గత కొన్ని రోజులుగా నుండి పేరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న ఓ నిరుపేద యువకుడికి ఆర్థిక సహాయం అందించిన దళిత ప్రజాసంఘాల నాయకులు, వికారాబాద్ జిల్లా దోమ మండలం మైలారం గ్రామానికి చెందిన మల్కాపురం వెంకటేష్, పెయింటింగ్ పని చేస్తూ జీవనం సాగించేవాడు తండ్రి మరణించడంతో కుటుంబ బాధ్యతలు తానే చూసుకునేవాడు ఇంతలోనే గత కొన్ని రోజులుగా పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్స్ సాలేటి వెంకటేష్, బహుజన ఉద్యమకారులు గార్లపల్లి మల్లన్న, శివాని లక్ష్మణ్, ఎమ్మెల్యే వెంకటేష్, శివాని మల్లేష్, దోరెపల్లి శ్రీనివాస్, బాబు, శివాని చెన్నయ్య, శ్రీను, ఆనంద్, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మైలారం సర్పంచ్ రాముల నాయక్, ఎదురే యాదయ్య, రత్నయ్య, బోయిని రమణయ్య, హనుమంతు నాయక్, పేంటు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# హల్వా వేడుక పూర్తి, లాక్ ఇన్ లోకి అందరూ



ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న కేంద్ర సాధారణ బడ్జెట్ సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఈ కీలక దశను సూచించే సంప్రదాయ కార్యక్రమం అయిన హల్వా వేడుకను మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు సహాయ ఆర్థిక మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. బడ్జెట్ రూపకల్ప నలో భాగమైన , కు చెందిన వివిధ విభాగాల కార్యదర్శులు, ఉన్నతాధికారులు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.హల్వా వేడుక అనం తరం నిర్మలా సీతారామన్ బడ్జెట్ ముద్రణ జరుగుతున్న ప్రెస్‌ను సందర్శించారు. బడ్జెట్ పత్రాల ప్రింటింగ్ ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. ఈ ఏడాది బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం నిర్మలా సీతారామన్‌కు వరుసగా తొమ్మిదోసారి కావడం విశేషం. అంతర్జాతీయంగా కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, దేశీయంగా 7.4 శాతం ఆర్థిక వృద్ధి అంచనాల మధ్య ఈ బడ్జెట్ ప్రాధాన్యం మరింత పెరిగింది.హల్వా వేడుకతో పాటు బడ్జెట్ లాక్-ఇన్ పీరియడ్ కూడా అధికారికంగా ప్రారంభమైంది. అంటే బడ్జెట్ తయారీలో నేరుగా పాల్గొన్న అధికారులు, సిబ్బంది బడ్జెట్ ప్రసంగం పూర్తయ్యే వరకు నార్త్ బ్లాక్ పరిధిలోనే ఉండాల్సి ఉంటుంది. ఈ కాలంలో వారికి బయట ప్రపంచంతో ఎలాంటి సంప్రదింపులు ఉండవు. ఫోన్ కాల్స్, బయటికెళ్లే అవకాశం కూడా ఉండదు. సీసీటీవీ నిఘా, కట్టుదిట్టమైన భద్రత మధ్య వీరు పూర్తిగా గోప్యతతో పని చేస్తారు. ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రసంగాన్ని పూర్తి చేసిన తర్వాతే ఈ లాక్-ఇన్ ముగుస్తుంది. సాధార ణంగా ఈ ప్రక్రియ ఐదు రోజులపాటు కొనసాగ ుతుంది. 1950లో బడ్జెట్ ముద్రణ సమయంలో సమాచారం లీక్ అయిన నేపథ్యంలో, గోప్యతను కాపాడేందుకు అప్పటినుంచి లాక్-ఇన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ కొత్త కార్యాలయం అయిన కర్తవ్య భవన్-1లో బడ్జెట్ ప్రింటింగ్ సదుపాయం లేకపోవడంతో, సంప్రదాయంగా నార్త్ బ్లాక్‌లోనే బడ్జెట్ పత్రాల ముద్రణ కొనసాగుతోంది. అందుకే ఈ ఏడాది కూడా రైసినా హిల్‌లోని నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ తయారీలో కీలక పాత్ర పోషించిన అధికారులకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్వయంగా హల్వా పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకతో దేశ ఆర్థిక దిశను నిర్దేశించే బడ్జెట్?కు చివరి మెట్టు చేరుకున్నట్టైంది.మొదటగా, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ముఖ్య అధికారులు లాక్-ఇన్‌లోకి వెళ్లారు. రెవెన్యూ విభాగం, వ్యయ విభాగం, ఆర్థిక వ్యవహారాల విభాగం, బడ్జెట్ డివిజన్‌లలో బడ్జెట్ రూపకల్పనలో ప్రత్యక్షంగా పాల్గొన్న సీనియర్ అధికారులు ఈ జాబితాలో ఉంటారు. వీరే పన్నులు, ఖర్చులు, ఆదాయ అంచనాలకు తుది రూపం ఇస్తారు. అలాగే ఆర్థిక శాఖ కార్యదర్శులు కూడా ఈ లాక్-ఇన్ ప్రక్రియలో భాగమవుతారు. ఫైనాన్స్ సెక్రటరీతో పాటు రెవెన్యూ, ఎక్స్‌పెండిచర్, ఎకనామిక్ అఫైర్స్ విభాగాలకు చెందిన కార్యదర్శులు బడ్జెట్ డాక్యుమెంట్స్‌ను సమీక్షించే కీలక బాధ్యతలో ఉండటంతో వారిని కూడా బయటి ప్రపంచం నుంచి పూర్తిగా వేరుచేస్తారు.బడ్జెట్ పత్రాల భద్రతలో అత్యంత కీలకమైన పాత్ర పోషించేది ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది. నార్త్ బ్లాక్‌లోని ప్రభుత్వ ముద్రణాలయంలో పనిచేసే టైప్‌సెట్టింగ్, కంపోజింగ్, పేజీ డిజైన్, ప్రింటింగ్, బైండింగ్ సిబ్బంది మొత్తం లాక్-ఇన్‌లో ఉంటారు. బడ్జెట్ పత్రాలు పూర్తిగా ముద్రించబడే వరకు వీరికి బయటకు వెళ్లే అవకాశం ఉండదు

# ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఓ టిప్పర్ సీజ్

- అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు
- ఎస్సై సిహెచ్ భరత్ కుమార్ రెడ్డి




**పరిగి జనవరి 29 :** అక్రమంగా ఎర్రమట్టిని ఓవర్ లోడ్ తో తరలిస్తున్న ఓ టిప్పర్, ను పట్టుకొని సీజ్ చేసిన చెన్గోముల్ ఎస్సై సిహెచ్ భరత్ కుమార్ రెడ్డి, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం నాడు తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఏపీ 29 డబ్లు ఎల్ 0481 గల ,టిప్పర్, లో ఓ వ్యక్తి పరిమితికి మించి ఎర్ర మట్టి నింపుకోని ఓవర్ లోడ్ తో వెళుతుండగా అట్టి వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసి సీజ్ చేసినట్టు ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... పరిమితికి మించి ఓవర్ లోడ్ తో అక్రమంగా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఓవర్ లోడ్ తో వెళ్లడం వల్ల ఇతర వాహనదారులకు ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది కాబట్టి వాటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వాహనాదారులు ఎట్టి పరిస్థితుల్లో ఓవర్ లోడుతో వెళ్లకూడదని ఆయన సూచించారు ఎవరైనా చట్ట విరుద్ధంగా అక్రమంగా ఓవర్ లోడ్ తో మట్టి తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

# భారీగా తగ్గనున్న వడ్డీ రేట్లు ఫిబ్రవరి 6న గుడ్ న్యూస్

దేశ ఆర్థిక వ్యవస్థ మరో కీలక మలుపు వద్ద నిలిచింది. ఫిబ్రవరి 6న జరిగే భారతీయ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన సమీక్షపై బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్ రంగాలతో పాటు సామాన్యులు హోమ్ లోన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, రెపో రేటు 0.25 శాతం తగ్గించే అవకాశాలు బలంగా ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆర్థికవేత్తలు అంచనా వేయడం మార్కెట్‌లో కొత్త చర్చకు తెరలేపింది. ఈసారి వడ్డీ రేట్ల తగ్గింపు జరిగితే, ఇది ప్రస్తుత చక్రంలో చివరి కోత కావచ్చని వారు స్పష్టం చేయడం విశేషం. అంటే, ఆర్‌బీఐ ఇకపై 'వేచి చూసే' ధోరణిలోకి వెళ్లే అవకాశం ఉందన్న సంకేతాలు కనిపిస్తు న్నాయి.ద్రవ్యోల్బణం అదుపులోనే కొనసాగుతుందన్న అంచనాలు, మరోవైపు ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదాలు.. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడమే ఆర్‌బీఐ ముందున్న అసలు సవాలు. బ్యాంక్ ఆఫ్ అమెరికా నివేదిక ప్రకారం, ఆర్థిక వృద్ధిలో అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో రెపో రేటును 5.25 శాతానికి తీసుకురావడానికి ఆర్‌బీఐ తన అధికారాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇది ఒక రకంగా వృద్ధికి ఊతమిచ్చే ప్రయత్నంగా నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా వినియోగ ఖర్చులు, పెట్టుబడులను పెంచేందుకు తక్కువ వడ్డీ రేట్లు కీలకంగా మారను న్నాయి.రెపో రేటు తగ్గితే దాని ప్రత్యక్ష ప్రభావం గృహ రుణాలపైనే పడుతుంది. ఉదాహరణకు.. రూ.50 లక్షల హోమ్ లోన్ 20 సంవ త్సరాల కాలానికి9 శాతం వడ్డీతో తీసుకున్న వారు ప్రస్తుతం సుమారు రూ.44,986.. వడ్డీ రూపంలో చెల్లిస్తున్నారు. వడ్డీ రేటు 0.25 శాతం తగ్గి 8.75 శాతానికి వస్తే, జువీ× సుమారు రూ.44,186కి తగ్గుతుంది.



అంటే ప్రతి నెలా దాదాపు రూ. 800 ఆదా. దీర్ఘకాలంలో చూస్తే, మొత్తం రుణ కాలంలో సుమారు రూ.1.9 లక్షల వరకు వడ్డీ భారం తగ్గుతుంది. ఇది మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఊరటే.తగ్గాలా లేక రుణ కాలం తగ్గాలాఇక్కడ మరో కీలక సెలక్షన్ కూడా ఉంది. తగ్గించకుండా, పాత కొనసాగిస్తే.. రుణ కాలపరిమితి సుమారు 10 నుంచి 12 నెలలు తగ్గుతుంది. దీంతో రుణం ఒక ఏడాది ముందే పూర్తవడమే కాకుండా, మొత్తం వడ్డీ ఆదా రూ. 4 లక్షలకు పైగా ఉండే అవకాశం ఉంది. దీర్ఘకా లికంగా ఇది ఆర్థికంగా చాలా లాభదాయకమైన మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా బ్యాంకులు వడ్డీ తగ్గినప్పుడు దే ఉంచి, రుణ కాలాన్ని ఆటోమేటిక్‌గా తగ్గిస్తాయి. తగ్గించుకోవాలనుకుంటే మాత్రం బ్యాంకును సంప్రదించి ప్రత్యేకంగా అభ్యర్థించాల్సి ఉంటుంది.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో హెల్ప్ లైన్ సెంటర్, కంట్రోల్ రూమ్, మీడియా సెల్ ఏర్పాటు

**కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 233 1495**
**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభం**





**వేములవాడ:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెల్ ను ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్ ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, మీడియా సెల్ ను అదనపు కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని సూచించారు. ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఉంటుందని, ఫోన్ చేసి చెప్పవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ ఎన్నికలు: తొలిరోజే జోరుగా 16 నామినేషన్లు

**కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5, బీజేపీ 3.. వేములవాడలో తొలిరోజు నామినేషన్ల పర్వం**
**వేములవాడ పట్టణంలో మొదలైన ఎన్నికల సందడి.. బరిలో ప్రధాన పార్టీలు!**



**వేములవాడ:** మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో పట్టణంలో రాజకీయ కోలాహలం మొదలైంది. మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులకు గాను నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు మొత్తం 16 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు తమ మద్దతుదారులతో తరలివచ్చి నామినేషన్ పత్రాలను సమర్పించారు. మొదటి రోజు దాఖలైన నామినేషన్ల వివరాలను పరిశీలిస్తే.. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి అత్యధికంగా 8 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, బీఆర్ఎస్ పార్టీ నుండి 5 మంది, బీజేపీ నుండి ముగ్గురు అభ్యర్థులు తమ పత్రాలను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులెవరూ మొదటి రోజు నామినేషన్లు వేయలేదు. ఎన్నికల నియమావళిని అనుసరించి అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించారని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని 28 వార్డుల్లోనూ ప్రధాన పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొనే అవకాశం కనిపిస్తోంది.


# వేములవాడ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

**కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్నగారి మాధవి లత**
**గత ఎన్నికల్లో 28 వార్డులో స్వల్ప తేడాతో ఓటమి**
**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ:** వేములవాడ మున్సిపల్ 28 వార్డుకు చెందిన గోపన్నగారి మాధవి లత బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు..గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు..వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు..

# భీమవరం గ్రామ పార్టీ అధ్యక్షులు గుండం రంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మహా పడిపూజ కార్యక్రమం





**ఎన్టీఆర్ జిల్లా జనవరి 28**వత్సవాయి మండలం భీమవరం గ్రామ పార్టీ అధ్యక్షులు గుండం రంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# భారత పత్రిక రంగ పితామహుడు - జేమ్స్ అగస్టస్ హిక్కీ

**(29 జనవరి "భారతీయ వార్తాపత్రికల దినోత్సవం" సందర్భంగా)**

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ ముడిచుకుపోయి పలకరిస్తుంది. ప్రతి రోజు ఉదయం వార్తల విందును వడ్డిస్తుంది. దినపత్రిక చూడని రోజు ఏదో తెలియని వెలితి వెంటాడుతుంది. వార్తాపత్రిక రాని వేళ మనసు నిలవదు, దినచర్య సజావుగా సాగదు. కాఫీ చప్పరిస్తూ పేపర్? చదివితే ఆ మజానే వేరు. దినపత్రిక ఉషోదయాన చదవడమనే అలవాటు ఉన్న వారు ఎందరో. ప్రజాస్వామ్య సౌధానికి, పార్లమెంటరీ వ్యవస్థకు 4వ పిల్లర్?గా పిలువబడే మీడియా నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. ఇలాంటి పలు రకాల మీడియాల్లో వార్తాపత్రికలు ప్రముఖంగా నిలబడుతూ ప్రతి దినం ప్రపంచ వార్తలను మన కళ్ల ముందు ఉంచుతాయి. దేశ గళాలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య పటిష్టమైన వారధిగా పత్రికలు సేవలు చేస్తున్నాయి. అవినీతిని బయట పెట్టడం, అక్రమార్కుల భరతం పట్టడం, సమ్మిళిత అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలవడం, పేదల పక్షాన నిలబడి పోరాడడం లాంటి ప్రధాన కర్తవ్యాలను నిర్వహిస్తున్న వార్తాపత్రికల మనుగడను నేటి డిజిటల్? సాంకేతిక వేదికలు మసకబార్చుతున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛకు ప్రతిరూపంగా వార్తాపత్రికలు నిలవాలి. నేటి ఆధునిక భారతంలో వార్తాపత్రికలు ప్రభుత్వాలకు వంత పలకడం, ఏదో ఒక పక్షాల నిలిచి వార్తలను తమకు అనుకూలంగా రాయడం లాంటి పోకడలతో ప్రజల్లో వార్తాపత్రికల మీద ఉన్న సదాభిప్రాయాన్ని సన్నగిల్లేలా చేస్తున్నానే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. విలువలతో కూడిన నిష్పక్షపాత వార్తలను అందించే పత్రికలు రోజు రోజుకు తగ్గుతున్నాయనే అభిప్రాయం కూడా క్రమంగా బలపడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు వాపోతున్నారు.

భారత తొలి వార్తాపత్రిక 'హిక్కీస్ బెంగాల్ గెజిట్':
మానవాళి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సామాజిక న్యాయాలు, ప్రభుత్వ పాలనలో మంచి చెడ్డలు, పౌరసమాజాన్ని జాగృత పరచడం, పౌరులకు అవసర సమాచార వితరణ లాంటి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న నేటి వార్తాపత్రిక ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడంతో పాటు జర్నలిస్టులు, ఎడిటర్లు, పబ్లిషర్ల అమూల్య సేవలను ప్రస్తుతించడానికి ప్రతి ఏట 29 జనవరి రోజున మన దేశంలో "భారతీయ వార్తాపత్రికల దినోత్సవం(ఇండియన్ న్యూస్ పేపర్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. భారతదేశంలో తొలిసారి జేమ్స్? ఆగస్టస్? హెక్కీ నాయకత్వంలో "హిక్కీస్? బెంగాల్? గెజిట్?" అనే వారపత్రిక కలకత్తా నుంచి 29 జనవరి 1780న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్? ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేయడం కూడా జరిగింది. భారతీయ వార్తాపత్రికల దినోత్సవం-2026 ఇతివృత్తంగా "సాధికారత, విషయ చైతన్యం కలిగిన సమాజం కోసం విశ్వసనీయమైన జర్నలిజం" అనబడే అంశాన్ని తీసుకోవడం ద్వారా దాని ప్రాముఖ్యతను తెలియజేసినట్లు అవుతున్నది.

వార్తాపత్రికల ప్రాధాన్యం:
ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరుగకుండా 'వాచ్?డాగ్'? వలె పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం లాంటి అనేక ప్రధాన ప్రయోజనాలను కలిగిస్తున్న వార్తాపత్రికలు మానవాళి నిత్యజీవితంగా ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్యమైన అనుబంధాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి ప్రయోజనాలకు తోడుగా ప్రజలను విద్యావంతులుగా మార్చడం, చదివే కళను పెంచి పోషించడం, సమాచార జ్ఞాన నైపుణ్యాలను పెంచడం, పారిభాషిక పదకోశాలను పెంచడం, భాషపై పట్టు సాధించే సాధనాలుగా ఉపయోగం, సమకాలీన సమస్యలను లోతుగా విశ్లేషించడం, పౌరసమాజ మంచి చెడ్డలను బయట పెట్టడం, రహస్య చీకటి ఒప్పందాలను బయట పెట్టడం లాంటి పలు అదనపు ప్రయోజనాలను వార్తాపత్రికలు కలిగి ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛయే ప్రజాస్వామ్యం అని, జర్నలిజం లేకుండా నిజమైన స్వేచ్ఛరాదని తెలుసుకుందాం. సమ్మిళిత సామాజిక అభివృద్ధికి పత్రికలు ఉత్ప్రేరకాలు అని, వార్తాపత్రికలు ప్రజలకు అమూల్య సేవకులని భావించాలి.

వార్తాపత్రికలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు:
డిజిటల్? టెక్నాలజీ వరదలో సంప్రదాయ వార్తాపత్రికల ఆదరణ క్రమంగా కొట్టుకుపోతున్నది. ఆన్?లైన్? పత్రికలు, సోషల్? మీడియా పోస్టింగ్స్?తో పాఠకుల్లో వార్తాపత్రికల పట్ల దృష్టికోణం మారుతున్నది. క్షణాల్లో డిజిటల్? వేదికల్లో ప్రపంచ వార్తలు ప్రజలకు చేరుతున్నాయి. టివీ చానెల్స్? 24 గంటల వార్తలతో పేపర్ చదవాలనే వాంఛ కూడా క్రమంగా తగ్గుతున్నది. వార్తాపత్రికల్లో ప్రకటనల రెవిన్యూ తగ్గడం, వినియోగదారుల అభిరుచులు మారడం, వార్తాపత్రికల మధ్య పోటీతత్వం పెరగడం, వార్తాపత్రికల ముద్రణ/నిర్వహణ ఖర్చులు పెరగడం, ప్రాంతీయ భాషలు పుట్టుకురావడం, డిజిటల్? వేదికలు ఏకీకరణ కాకపోవడం, వార్తాపత్రికపై నమ్మకాలు సన్నగిల్లడం, పర్యావరణ అంశాలు, ఎల్లో జర్నలిజం, కరోనా విపత్తు లాంటి సవాళ్ల నడుమ వార్తాపత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, మారుతూనే ఉన్నది. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మనుగడ సుసాధ్యం కావడానికి నిక్కచ్చి వార్తలను అందించడం, నాణ్యమైన సమాచారం చేరవేయడం, డిజిటల్ ఇంటిగ్రేషన్? సాధించడం, ప్రతిభావంతులైన నిజాయితీపరులు మాత్రమే విలేకరులుగా సేవలు అందించడం, తటస్థ పాత్రలో పత్రికలను నడపడం, పాఠకుల అభిరుచుల ఆధారంగా పత్రికల్లో సమయానుకూలంగా మార్పులు చేయడం, ప్రభుత్వాలు తమ ప్రకటనలతో ప్రోత్సహించడం, మెరుగైన ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవడం పత్రికా యాజమాన్యాలకు తప్పనిసరి అని గమనించాలి. వేగవంతమైన డిజిటల్? నరుడికి పేపరు చదివే ఓపిక సన్నగిల్లడంతో సంప్రదాయ వార్తాపత్రికల మనుగడ ప్రమాదకరంగా మారుతున్నది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని "భారతీయ వార్తాపత్రికల దినోత్సవ" వేదికగా పౌర సమాజం పత్రికను ఆదరిస్తూ, అన్ని విషయాలను అంశాలను అవగాహన చేసుకుంటూ బాధ్యతగల పౌరులుగా నిలుద్దాం, మన వార్తాపత్రికలను మనమే కాపాడుకుందాం.

లయన్: కెప్టెన్: డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

# భారత్ - ఈయుల మధ్య "మదర్ ఆఫ్ ఆల్ డీల్స్"

రెండు పెద్ద ఆర్థిక శక్తులుగా పేరు తెచ్చుకున్న భారత్, యూరోపియన్ యూనియన్‌ల మధ్య తాజాగా మరో చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం నిజరూపై దాల్చడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దాదాపు రెండు దశాబ్దాల చర్చల ఫలితంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారు కావడం ఇరుపక్షాలకు శుభ పరిణామమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారతదేశం, యూరోపియన్? యూనియన్?ల మధ్య జరిగిన ఈ ఒప్పందాన్ని "మదర్? ఆఫ్ ఆల్? డీల్స్?" లేదా "అన్ని ఒప్పందాలకు తల్లి" లాంటిదని కూడా అభివర్ణించడం సముచితంగా ఉన్నది. భారత్?, ఈయులు కలిసి దాదాపు 191 కోట్ల జనాభా (ప్రపంచ జనాభాలో 23 శాతం), పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాల కూటములుగా నిలుస్తున్నాయి. భారతదేశానికి 2వ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా దాదాపు మొత్తం 11.5 శాతం వాణిజ్యం జరుగుతున్నది.

"అన్ని ఒప్పందాలకు తల్లి" లాంటిది:
భారత్ నుంచి ఈయూ దేశాలకు యంత్రాలు, ఉపకరణాలు, రసాయనాలు, మూల లోహాలు, ఖనిజ ఉత్పత్తులు, వస్త్రాల ఎగుమతులు జరుగుతున్నాయి. ఈయూ నుంచి భారత్?కు దిగుమతుల జాబితాలో యంత్రాలు, ఉపకరణాలు, రవాణా పరికరాలు, రసాయనాలు లాంటివి జరుగుతున్నాయి. ఇటీవల ఈయూ నుంచి దిగుమతులతో పోల్చితే భారత ఎగుమతులు అధికంగా ఉండడం విశేషం. తాజాగా జరిగిన భారత్? - ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని "అన్ని ఒప్పందాలకు తల్లి" లేదా "మదర్? ఆఫ్? ఆల్? డీల్స్" అని పిలుస్తున్నారు. రానున్న రోజుల్లో భారతదేశానికి ఈయూ కీలకమైన ఆర్థిక ఊ వ్యూహాత్మక భాగస్వామిగా నిలువనున్నది. ఈయూ కమీషన్? అధ్యక్షురాలు "ఉర్సులా వాన్? డెర్? లోయన్"?తో కలిసి ఈయూ కౌన్సిల్? అధ్యక్షులు "ఆంటోనియో కోస్టా" భారత 77వ రిపబ్లిక్ డే సంబరాలకు ముఖ్య అతిథులుగా హాజరై "అన్ని ఒప్పందాలకు తల్లి" లాంటి అతి ముఖ్యమైన ఒప్పందం చేసుకొని భారత్ ముందుకు సాగుతున్నాయి. నేడు జరిగిన ఒప్పందాలకు అధికారిక ముద్ర వేయాల్సి ఉంది. దీని కోసం ఈయూ, భారత్? పార్లమెంట్లు కూడా ఆమోదం తెలుపవలసిన ఉంది.

అంతర్జాతీయ అనిశ్చితి నడుమ వ్యూహాత్మక ముందడుగు:
2024-25లో ఈయూతో భారత వస్తు వ్యాపారం దాదాపు వి 136.53 బిలియన్లుగా ఉన్నది. ఇందులో ఎగుమతులు వి 75.85 బిలియన్లు, దిగుమతులు వి 60.68 బిలియన్లుగా నమోదు అయ్యింది. ఈ వాణిజ్య ఒప్పందంతో భారతదేశానికి ఈయూ అతి పెద్ద వస్తువుల మార్కెట్?గా నిలువనున్నది. 2024లో ఈయూతో ఐటీ, టెలికమ్?, వ్యాపార సేవల వాణిజ్యం వి 83.10 బిలియన్లుగా విస్తరించింది. భారత మొత్తం ఎగుమతుల్లో 17 శాతం వాటా ఈయూతో ముడిపడి ఉన్నది. ఫ్రాన్స్?, జర్మనీ, స్పెయిన్?, స్వీడెన్?, పోలాండ్?లతో సహా 27 దేశాల యూరోపియన్? యూనియన్? మొత్తం జనాభా 45 కోట్ల ఉండగా, భారతదేశ జనాభా నేడు దాదాపు 146 కోట్లు ఉన్నది. ఈ రెండు కూటములు కలిపి ప్రపంచ జీడీపీలో 21 శాతంగా నమోదు అవుతున్నది. ఈ ఒప్పందం ద్వారా సుంకాలు తగ్గడం, నిబంధనలు సరళీకృతం కావడం, సేవల మార్కెట్? ఇరువైపులా బలపడడం లాంటి లక్ష్యాలు నెరవేరనున్నాయి. దీని ద్వారా ఈయూ మర్కెట్?లో భారత ఉత్పత్తులకు గిరాకీ పెరగనుంది. భారత్, ఈయూలు ప్రత్యర్థులు కాదు, విలువ గొలుసు యొక్క విభిన్న దశలపై పని చేసే భాగస్వాములు అని భావించాలి. ఈ చారిత్రాత్మక ఒప్పందం అమెరికన్? ట్రంప్?ను ఇరకాటం పెట్టడంతో పాటు యూఎస్? సుంకాల కొరడా భారత్?పై జులపడానికి ముక్కుతాడు వేయడం జరిగింది. ఈ ఒప్పందం వల్ల రక్షణ రంగం, క్లీన్? ఎనర్జీ, డిజిటల్? టెక్నాలజీ, స్పేస్? టెక్నాలజీ రంగాల్లో ఇరు పక్షాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక బంధానికి నిదర్శనంగా నిలువనుంది. ఈ ఒప్పందం అమలు జరిగితే, దశాబ్దాల చర్చలకు ముగింపు పలకడంతో పాటు రెండు అతి పెద్ద ప్రజాస్వామ్య మార్కెట్ల మధ్య సరి కొత్త అధ్యాయం మొదలుకానుంది. ఈ డీల్?తో డొనాల్డ్ ట్రంప్ దూకుడుకు భారత్ ధీటైన సమాధానం ఇచ్చినట్లు అయ్యింది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

**రాజన్న సిరిసిల్ల జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**వేములవాడ నామినేషన్ కేంద్రంలో పరిశీలన**





**వేములవాడ:**స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని రాజన్న సిరిసిల్ల జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, ఇతర ఏర్పాట్లను పరిశీలించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో తగిన సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, క్యూలైన్ నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో గడియారం ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, ప్రజలకు త్రాగునీరు, తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 28వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. వేములవాడలో 28 వార్డులకు సంబంధించి.. 10 మంది ఆర్ఓలు, 10 మంది ఏఆర్ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం లను నియమించామని విచారించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. ప్రతి మున్సిపల్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. వారి వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. జిల్లా యంత్రాగం, మున్సిపల్, పోలీసుల ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఉదయభాను .

**ఎన్టీఆర్ జిల్లా జనవరి 28** బిజగ్గయ్యపేట పట్టణంకు రంగుల మహోత్సవానికి పెనుగంచిప్రోలు గ్రామం నుండి విచ్చేసి దాదాపు 25 రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకొని ఈరోజు తిరిగి ప్రయాణం అయిన గోపయ్య సమేత తిరుపతమ్మ దేవత మూర్తులను దర్శించుకున్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు అనంతరం ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు జనసెన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





గురువారం, జనవరి 29, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## మూడు జీపీలకు మిషన్ భగీరది నీళ్లు సరఫరా చేయాలని గ్రామస్తుల ఆవేదన

- గొంతులు ఎండిపోయి ప్రాణాలు పోయిన పట్టించుకొని అధికారులు...
- నిద్రమత్తులో మిషన్ భగీరది అధికారులు...





**కొమరంబీమ్ ఆసిఫాబాద్:, జనవరి 28** :కొమర ంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజ కవర్గం కౌటాల మండలంలోని దాదాపు పార్డి, కౌటి, విరవెల్లి తదితర 14 గ్రామాలకు గత 2నెలల నుండి మిషన్ భగీరద నీళ్లు సరఫరా లేక గ్రామాల ప్రజలు బుక్కెడి నీళ్లు త్రాగుటకు దొరకని పరిస్థితి నెలకొందని తీవ్ర అవేదన వ్యక్తం చేశారు. నీళ్ల సమస్యల వల్ల కూలి పనుల కు వెళ్లే వారికి, రైతులకు, పనులకు తీవ్ర అంతరాయం నష్టం జరుగుతుంది.స్థానిక నాయకులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, మిషన్ భగీరది అధికారులకు, సిబ్బందికి చెప్పిన పట్టించుకోవడం లేదని అగ్ర హించారు.ఇట్టి విషయం పై పార్డి గ్రామ దర్శిని చరవాణి ద్వారా వివరణ కోరగా 3 జీపీ ల ప్రజలకు నీళ్లు సరఫరా నిలిపివేశారని, నీళ్లు లేకతీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని పై అధికారులకు విన్నవించామని అన్నారు. మిషన్ భగీరది ఏ ఇ ని చరవాణి ద్వారా వివరణ కోరగా 3జీపీ లకు నీళ్లు సరఫరా నిలిపివేసిన వార్త వాస్తవమే. ముత్తంపేట గ్రామంలో ఇండ్లు నిర్మాణం చేపట్టాగా పైప్ పగిలి నందున నీళ్ల సరఫరా నిలిపివేశామని ఇట్టి విషయం పై ఉన్నతాధికారులకు, ఎంపీడీఓ కు నివేదిక ఇవ్వగ త్వరలో నే మరుమత్తులు చెసి జీపీలకు నీళ్ల సరఫరా చేస్తామనిఅన్నారు. ఏది ఏమైనా వెంటనే సంబంధిత అధికారులు క్షేత్ర స్టాయిలో సందర్శించి నీటి సరఫరా నుపునరిద్దరిచాలని కౌటాల మండలం యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి కార్తీక్, పార్డి గ్రామ వార్డు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**ఓదెల: జనవరి 28** :పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా తన ఎత్తు బంగారం(బెల్లం) సమర్పించి ఆ చల్లని తల్లుల దీవెనలతో ప్రాంత ప్రజల ందరూ అయురారోగ్యాలతో , సిరిసంపదలతో , భోగభాగ్యాలతో మరియు పాడి పంట లతో జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య , మాజి సర్పంచ్ శంకర్ , రాజేశం , మల్లయ్య , రాహుల్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండల కేంద్రంలో ఎమ్మార్వో,ఎంపీడీఓ అధ్యక్షతన సీఎం కప్ క్రీడల నిర్వహణకు సమావేశం



**ఓదెల: జనవరి 28** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో ఎంపీడీవో , ఎంఈఓ, పి ఇ టి –పి డి లు సీఎం కప్ క్రీడా పోటీల సమావేశంలో పాల్గొనడం జరిగింది. సీఎం కప్ క్రీడలు ఫిబ్రవరి 2వ, 3వ తేదీలలో ఉంటాయని ఎమ్మార్వో తెలిపారు.

క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు వారు రిజిస్టర్ అయినటువంటి ఫారం మరియు ఆధార్ కార్డు తీసుకొని రాగలరని తెలిపారు . క్రీడా పోటీలు కనగర్తి ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండవలెను. ఇప్పటి వరకు 256 మంది యువతి యువకులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకొని వారు ఈ క్రీడా పోటీలలో పాల్గొనే అవకాశం ఉండదు.

ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకొనే వారు త్వరగా చేసుకోవాలని అధికారులు కోరారు.

## అంబరాన్ని తాకిన సంబరం



**పార్వతిపురం మన్యం జిల్లా, శంబర, జనవరి 28** :భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు... శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి సిరిమానోత్సవం కనుల వేడుకగా ముగి సింది. సుమారు 900 పోలీసుల బందోబస్తుతో లక్షలాది గా ప్రజలు చుట్టుపక్కల రాష్ట్రాలైన ఒడి స్సా, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ నుండి పాల్గొన్నారు. పూజారి జన్నీ పేకాపు భాస్కరరావు మేళ, తాళాల, కోలాటాల మధ్య సిరిమాను ను అధిరోహించారు. మంగళవారం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు సినిమానోత్సవం ప్రారంభమైంది వివిధ శాఖల అధికారుల, నాయకుల, ప్రజల సమన్వయంతో అంగరంగ వైభవంగా సినిమానోత్సవం ముగిసింది.

# అప్పన్నహస్తం కోసం ఎదురుచూపు ఆదుకోవాలని... గోమాస్ వర్షిత 10వ తరగతి విద్యార్థిని

ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తల్లిదండ్రుల ఆవేదన...







**కొమరం బీమ్ఆసిఫాబాద్:జనవరి 28** :కొమరంబీమ్ ఆసిఫాబాద్, జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన,నిరుపేద కుటుంబానికి చెందిన గోమాస్ దేవాజి, భారతి వారి కుమార్తె వర్షిత పెంచికల్ పేట్ మండలం కేంద్రంలో కస్తూరి బా విద్యా లయంలో 10వ తరగతి చదువుచున్నది, పాఠశాల లోఉదయం 11:30సమయంలో చదువుకొను అకస్మాత్తుగా, ఆకస్మికంగా పడిపోవడంతో ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు హుటా హుటిన కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ హాస్పిటల్ కు తరలించారు. వెంటనే వైద్యులు పరీక్షకించి, సిటీ స్కాన్ తీసి, రక్తం గడ్డ కట్టిందని తెలిపారు. వెంటనే వైద్యులు మెదడుకు సంబందించిన ఆసుపత్రికి తరలించి శాస్త్ర చికిత్స చేయ వలిసి ఉందని సూచించారు. అక్కడనుండి కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ కు తరలించి పిడి యాట్రిక్ ఐసీయు నందు అడ్మిట్ చేశారు, వైద్యులు పరీక్షకించి సిటీ స్కానింగ్, సిటీ యాంజియోగ్రఫ్రి ఎమ్మ రై స్కానింగ్ తీసి, మెదడుకు సంబదించిన శాస్త్ర చికిత్స అవసరమని, ఐదు రోజులు అబ్జెర్వేషన్ లో ఉంచామని తెలిపారు. చికిత్స కు సంబంధించి రోజు వారి ఖర్చుల నిమిత్తం 50వేలకు మించి వస్తుందని వైద్యులు తెలుపడంతో నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున శాస్త్ర చికిత్స కు, ప్రభుత్వం, సహాయము చేయు దాతలు మీ తోచిన సహాయం మానవతా దృక్పథం తో మా కుమార్తెను ఆదుకోని కాపాడాలని, అప్పన్నహస్తంకోసం,ఈ క్రింది ఫోన్ నంబర్ కు 6281703205,,6304398075,,సహాయం అందించాలని కోరుతూ, ఎదురుచూస్తున్నా వర్షిత,వారి కుటుంబికులు వేడుకొం టున్నారు. ఇట్టి విషయం పై కస్తూరి బా విద్యాలయం ఎస్ ఓ కవిత ను చరవాణి ద్వారా వివరణ కోరగా స్టడీ టైం లో ఒకేసారి కిందపడి పోయిందని వెంటనే కాగజ్ నగర్ ప్రజాకేర్ ఆసుపత్రికి తరలి ంచమని అక్కడి నుండి మా హెడ్ ఆఫీస్ కు సమాచారము ఇవ్వగా మెరుగైన చికిత్స అందించాలని,కోరగా,నిమ్స్ ఆసుపత్రికి తర లించారని తెలిపారు.మేము అందుబాటులో ఉండి విద్యా ర్థిని ఆదుకుంటామని భరోసా కల్పిస్తు, బాధ్య తగావ్య వహారి స్తా మని అన్నారు..

## ప్రోటోకాల్ రగడ తెలంగాణ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదు

- కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేసిన తలకొండపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్



**తలకొండపల్లి: జనవరి 28,** కొండ పైన వెలసిన స్వయంభు వారాహి లక్ష్మి నరసింహా స్వామి రూపం..మండల కేంద్రంలో దేవకి గార్డెన్ లో. బుధవారం చేతన ఫౌండేషన్ వారు ఉచిత కుట్టు మిషన్ పంపిణీ. కార్యక్రమాన్ని, చేపట్టారు.స్థానిక, ఎమ్మెల్యే నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కుట్టు, మిషన్లను పంపిణీ చేయడం జరిగింది.దీనిపై తలకొండపల్లి సర్పంచ్ కటికెల,శేఖర్ యాదవ్ ఈ కార్యక్రమం పట్ల తనకు సమాచారం ఇవ్వకుండా అవమానించారని. అధికారులు.ప్రోటోకాల్ పాటించడం లేదని పంపిణీ వేదిక ముందు స్థానిక నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## అట్టహాసంగా బి ఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు

- ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు







**ఆమనగల్లు జనవరి28 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆమనగల్ పట్టణంలో వార్డులకు పోటీ చేయనున్న బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులు మొదటి రోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్ లను దాఖలు చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ లోని 6 వ వార్డుకు డాక్టర్ పత్యా నాయక్, 8వ వార్డుకు ఎనుమల రమేష్, 4 వ వార్డుకు దుడ్డు ఆంజనేయులు యాదవ్, 10వ వార్డుకు మంచుకొండ పద్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, రాములు యాదవ్, శేఖర్ రెడ్డి, బాలకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్, గుత్తి బాలస్వామి, చలి చీమల సతీష్, కృష్ణ యాదవ్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఏఎస్ఓ రవళికి ఘనంగా సన్మానం



**చెన్నారావుపేట: 28 జనవరి :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోనీ తాసిల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న రవళికి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందారు.రవళి ఉత్తమ అవార్డు పొందిన సందర్భంగా చెన్నారావుపేట మండల జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, మండల అధ్యక్షులు మంద నరేష్ మండల, ఉపాధ్యక్షురాలు అలువాల కళ్యాణి, ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, గాదె తిరుపతి, ఉద్యోగులు ఆర్ఐ రషీద్, మమత, శివ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం గా ( బోరింగ్ చేతి పంపులు ) మరురత్తులుచెసి నీళ్ల దాహం తీరుస్తున్న మెకానిక్ బుదయ్య

- 3సంవత్సరాలనుండి మండలం లో రిపేర్ చేసిన జీతం ఇవ్వని జీపీ కార్యదర్శులు



**కొమరంబీమ్ ఆసిఫాబాద్:జనవరి 28** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జుర్ మండలం సుస్మీర్ గ్రామ ఆదివాసీ బిడ్డ, బుదయ్య బోరింగ్ మెకానిక్ గత 3సంవత్సరాలనుండి మండ లం లోని 22జీపీలలో చేతిపంపులు మరమ్మత్తులు చేశారు,చేస్తున్నారు. ఇప్పటివరకు నయాపైసా ఇవ్వడం లేదని, నా స్వంత ఖర్చులతోతిండి, బట్ట, పొట్ట, పిల్లలకు చదువు బైక్ కు పెట్రోల్,భరించుకుంటూ పనులు చేస్తున్నాను. అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నాను. ఏ కార్యదర్సులను అడిగిన బడ్జెట్ లేదు అంటూ కాలయాపన చేశారు. నాకు దికకెవరుఅంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు చెప్పిన పట్టింకోవడంలేదు. నూతన పాలక వర్గాలు జిపి లలో ఏర్పడ్డాయి. ఇప్పుడైనా నాపై కనికరించి గతసంవత్సరాలనుండి, చేసిన పనులు చేస్తున్న జీతం ఇవ్వాలని, జీతం లేక కుటుంబ పోషణ భారం అవుతుందని, చేతి పంపులు రిపేర్ చేసిన డబ్బులు ఇవ్వాలని లేదా ఎలా జీవనోపాధి కోనసాగేదేట్లాని వేడుకోంటున్నారు.

## 4 గంటల్లోనే సొంత ఇల్లు రెడీ..





సాధారణంగా ఇల్లు కట్టడం, పెళ్లి చేయడం జీవితంలో అత్యంత కీలకమైన మైలురాళ్లు. ముఖ్యంగా ఇల్లు కట్టడం అంటే సమయం, ఖర్చు, నాణ్యత, నమ్మకం అన్నీ కలిసి సుదీర్ఘ ప్రక్రియగా మారిపోతుంది. డిజైన్ ఎంపిక నుంచి సామగ్రి కొనుగోలు, పనివాళ్ల లభ్యత, వాతావరణం వరకు ప్రతి అంశం నిర్మాణ కాలాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలోనే భారతీయ గృహ నిర్మాణ రంగానికి కొత్త దిశ చూపే ప్రయత్నంగా షార్క్ ట్యాంక్ ఇండియా తాజా సీజన్‌లో 'అప్రియర్ బిల్డ్' అనే స్టార్టప్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది.4 గంటల్లో ఇల్లు..అప్రియర్ బిల్డ్ స్టార్టప్ మోడల్ పూర్తిగా మాడ్యులర్ హౌసింగ్ టెక్నాలజీపై ఆధారపడి ఉంటుంది. అంటే సంప్రదాయంగా సైట్‌లో ఇటుకలు, సిమెంట్‌తో ఇల్లు కట్టే విధానానికి భిన్నంగా, ఇంటికి అవసరమైన గోడలు, ఫ్లోర్లు, పైకప్పులు, వైరింగ్, ప్లంబింగ్ వంటి భాగాలను ముందుగానే ఫ్యాక్టరీలో తయారు చేస్తారు. అనంతరం వాటిని నిర్మాణ స్థలానికి తీసుకువచ్చి కేవలం 4 గంటల్లోనే ఒక ప్రామాణిక యూనిట్‌ను ఇన్‌స్టాల్ చేయవచ్చు.ఈ విధానంలో నిర్మించిన ఇల్లు తాత్కాలికంగా కనిపించినా, డిజైన్ పరంగా, నాణ్యత పరంగా బలంగా ఉంటుంది. కంపెనీ ప్రకారం, ఈ ఇళ్లు 30 నుంచి 40 ఏళ్ల వరకు ఎలాంటి నిర్మాణ సమస్యలు లేకుండా ఉపయోగించవచ్చు. అంతేకాదు, వాతావరణ మార్పులు, వర్షాలు లేదా పనివాళ్ల ఆలస్యం వంటి సమస్యలు ఈ విధానంలో చాలా వరకు తగ్గిపోతాయి.కాగా అప్రియర్ బిల్డ్ ఇంటి ప్రత్యేకత ఏమిటంటే, దీనిని పూర్తిగా మడతపెట్టి ప్యాక్ చేయవచ్చు. ఆ తరువాత ట్రక్కు ద్వారా కావాల్సిన ప్రాంతానికి తరలించి, నిపుణుల సహాయంతో కొన్ని గంటల్లోనే అక్కడ ఇన్‌స్టాల్ చేయవచ్చు. అవసరమైతే ఒక చోట నుంచి మరో చోటుకు తరలించే అవకాశం కూడా ఉంటుంది. భవిష్యత్తులో బహుళ అంతస్తుల మాడ్యులర్ ఇళ్లను కూడా ఈ టెక్నాలజీ ద్వారా నిర్మించాలనే లక్ష్యంతో కంపెనీ ముందుకు సాగుతోంది.

ఇలాంటి టెక్నాలజీ ఇప్పటికే యూరప్, అమెరికా వంటి దేశాల్లో విస్తృతంగా ఉపయోగంలో ఉంది. కానీ భారతదేశంలో మాత్రం ఇది ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. అందుకే అప్రియర్ బిల్డ్‌ను దేశీయ గృహ నిర్మాణ రంగంలో ఒక ఇన్నోవేటివ్ గేమ్ చేంజర్‌గా భావిస్తున్నారు.

షార్క్ ట్యాంక్ ఇండియా వేదికగా అప్రియర్ బిల్డ్ తన ఐడియాను ప్రెజెంట్ చేయగా, ప్రముఖ వ్యాపారవేత్త కునాల్ బహల్ ఈ స్టార్టప్‌పై ఆసక్తి చూపారు. చివరకు ఆయన రూ.2 కోట్ల పెట్టుబడిని అందించేందుకు అంగీకరించారు. దీనికి ప్రతిఫలంగా కంపెనీలో 2.5% ఈక్విటీని పొందనున్నారు. అనుపమ్ మిట్టల్ కూడా ఈ స్టార్టప్‌పై ఆసక్తి చూపినప్పటికీ, చర్చల అనంతరం అప్రియర్ బిల్డ్ బృందం కునాల్ బహల్ ఆఫర్?ను ఓకే చేసింది. ఈ పెట్టుబడి వెనుక ప్రధాన షరతుగా, భవిష్యత్తులో పెద్ద ఆర్డర్లు తెచ్చుకోవడం, మెరుగైన మార్జిన్లు సాధించడం అనే లక్ష్యాలను కంపెనీ నిరూపించాల్సి ఉంటుంది. ఆ దిశగా ఇప్పటికే అప్రియర్ బిల్డ్ తన తదుపరి విస్తరణ దశకు సిద్ధమవుతోంది.

భారత గృహ నిర్మాణ రంగానికి కొత్త దిశ..ఈ మోడల్ విజయవంతమైతే, భారతదేశంలో ఇల్లు కట్టే సమయం గణనీయంగా తగ్గడమే కాకుండా ఖర్చు కూడా నియంత్రణలోకి వచ్చే అవకాశం ఉంది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ టెక్నాలజీ ఉపయోగపడే అవకాశముంది. ముఖ్యంగా తాత్కాలిక నివాసాలు, వర్క్?సైట్లు, విపత్తుల తర్వాత పునరావాస గృహాల నిర్మాణంలో ఇది కీలక పాత్ర పోషించవచ్చు.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మళ్లీ టాప్‌టెన్‌లోకి సూర్యకుమార్




ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 ర్యాంకింగ్స్ లో భారత క్రికెట్ జట్టు సారథి సూర్యకుమార్ యాదవ్ టాప్ టెన్ (ర్యాంక్ 10) బ్యాట్స్‌మెన్ జాబితాలో తిరిగి చోటు దక్కించుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్‌లో అదరగొడుతున్న సూర్యకుమార్.. ఐదు స్థానాలు ఎగబాకి 717 రేటింగ్ పాయింట్లతో ఏడో స్థానానికి ఎగబాకాడు.పొట్టి క్రికెట్?లో పరుగులు సాధించడానికి ఇబ్బందిపడుతున్న సూర్యకుమార్ మళ్లీ ఫామ్?లోకి వచ్చాడు. న్యూజిలాండ్?తో జరిగిన రెండో టీ20లో 82, మూడో టీ20లో 57 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా మూడో టీ20లో 68 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్? ఆడాడు. కేవలం 14 బంతుల్లోనే అర్ధసెంచరీ చేశాడు.నాగపూర్‌తో జరిగిన తొలి మ్యాచలో 35 బంతుల్లో 84 పరుగులు చేశాడు. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్?లో 929 రేటింగ్ పాయింట్లతో తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇంగ్లండ్? క్రికెటర్ ఫిల్ సాల్ట్ (849), తిలక్ వర్మ (781) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు స్థానాలు ఎగబాకి 13వ ర్యాంకులో నిలిచాడు.అదేవిధంగా మూడో టీ20లో మూడు వికెట్లు తీసి రాణించాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్? పాండ్య ఒక స్థానం ఎగబాకి మూడో ర్యాంకుకు, శివమ్ దుబే ఐదు స్థానాలు ఎగబాకి పదకొండవ ర్యాంకుకు చేరుకున్నారు. అక్షర్ పటేల్ 3 స్థానాలు పడిపోయి 13వ ర్యాంకులో ఉన్నాడు.

# భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్థాన్ బికారే



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం నిప్పు మీద నడుస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా ఫిబ్రవరి 15న భారత్‌తో జరగాల్సిన హై-వోల్టేజ్ మ్యాచ్?ను బహిష్కరించాలనే ఆలోచన పీసీబీని ఇరకాటంలో పడేసింది. రాజకీయ కారణాల వల్ల లేదా భారత్ తమ దేశానికి రావడం లేదనే కోపంతో మ్యాచ్ ఆడకూడదని నిర్ణయిస్తే, దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఈ ఒక్క మ్యాచ్ బహిష్కరణ వల్ల పాకిస్థాన్ దాదాపు 38 మిలియన్ డాలర్ల (సుమారు రూ.348 కోట్లు) నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.ఎందుకు ఇంత భారీ జరిమానాప్రపంచ క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ అంటేనే కాసుల వర్షం. బ్రాడ్?కాస్టర్లు, స్పాన్సర్లు, అడ్వర్టైజింగ్ కంపెనీలు ఈ ఒక్క మ్యాచ్ ద్వారానే వందల కోట్లు సంపాదిస్తాయి. ఒకవేళ పాకిస్థాన్ తప్పుకుంటే, బ్రాడ్?కాస్టర్ కంపెనీకి జరిగే నష్టాన్ని పీసీబీ నుంచి వసూలు చేసేందుకు వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఐసీసీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం.. పీసీబీకి అందే వార్షిక ఆదాయం నుంచి ఈ జరిమానా మొత్తాన్ని కోత విధించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు ఇది కోలుకోలేని దెబ్బ.పీసీబీ ముందున్న ప్రత్యామ్నాయాలుపాకిస్థాన్ మీడియా కథనాల ప్రకారం.. బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. వారి ముందు ప్రస్తుతం నాలుగు ఆప్షన్లు ఉన్నట్లు తెలుస్తోంది:టోర్నమెంట్ మొత్తాన్ని బహిష్కరించడం. కేవలం భారత్‌తో మ్యాచ్‌కు దూరంగా ఉండటం.నల్ల బ్యాడ్జీలు ధరించి అన్ని మ్యాచ్‌లు ఆడటం.టోర్నీలో తమ విజయాలను బంగ్లాదేశ్‌కు అంకితం చేయడం ద్వారా నిరసన తెలపడం. కానీ, మొదటి రెండు ఆప్షన్లు పాక్ క్రికెట్‌ను సర్వనాశనం చేస్తాయి. ఐసీసీ నుంచి నిషేధం ఎదుర్కోవడమే కాకుండా, భవిష్యత్తులో జరిగే మెగా టోర్నీలకు కూడా అనర్హత వేటు పడే ప్రమాదం ఉంది.నిర్ణయం ఎప్పుడుఈ తీవ్రమైన సమస్యపై తుది నిర్ణయం శుక్రవారం లేదా వచ్చే సోమవారం లోపు వెలువడే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఈ వివాదాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు. ఒకవేళ పాకిస్థాన్ మెట్టు దిగి మ్యాచ్ ఆడితే సమస్య సద్దుమణుగుతుంది, లేదంటే పాక్ క్రికెట్ చరిత్రలో ఇది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోతుంది. సొంత గడ్డపై తమ పరువు కాపాడుకోవాలా లేక ఆర్థికంగా చితికిపోవాలా అనే సందిగ్ధంలో పాకిస్థాన్ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతోంది.

# వరల్డ్ కప్ 2024 ఫైనల్ రిపీట్




: టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలవడానికి సమయం దగ్గర పడింది. ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 7 నుంచి అధికారికంగా టోర్నమెంట్ ప్రారంభం కానుండగా, దానికి ముందు అన్ని జట్లు వార్మప్ మ్యాచ్?లలో తలపడనున్నాయి. ఇందులో భాగంగా భారత జట్టు తన ఏకైక వార్మప్ మ్యాచ్?ను పటిష్టమైన సౌత్ ఆఫ్రికాతో ఆడనుంది. 2024 వరల్డ్ కప్ ఫైనల్ ప్రత్యర్థుల మధ్య జరగనున్న ఈ పోరు అభిమానుల్లో అప్పుడే ఆసక్తిని రేకెత్తిస్తోంది.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా భారత క్రికెట్ జట్టు తన వ్యూహాలకు పదును పెడుతోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా, ఫిబ్రవరి 4న నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో సౌతాఫ్రికాతో తలపడనుంది. గతేడాది జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్?లో ఈ రెండు జట్లు తలపడగా, భారత్ విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. ఇప్పుడు మళ్లీ అదే ప్రత్యర్థితో వార్మప్ మ్యాచ్ జరుగుతుండటంతో ప్రాక్టీస్ మ్యాచ్ అయినప్పటికీ దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుంది.ఈ మెగా టోర్నమెంట్ ఫిబ్రవరి 7 నుంచి అధికారికంగా ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లు తలపడతాయి. విశేషమేమిటంటే.. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లు ఎలాంటి అధికారిక వార్మప్ మ్యాచ్?లు ఆడటం లేదు. అవి నేరుగా ద్వైపాక్షిక సిరీస్‌ల ద్వారా ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించుకున్నాయి. మరోవైపు పాకిస్థాన్ కూడా ఒకే ఒక వార్మప్ మ్యాచ్?ను ఫిబ్రవరి 4న ఐర్లాండ్‌తో కొలంబో వేదికగా ఆడనుంది. బంగ్లాదేశ్ స్థానంలో వచ్చిన స్కాట్లాండ్ జట్టు మాత్రం రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడబోతోంది.భారత ప్రధాన జట్టుతో పాటు, ఇండియా-ఏ జట్టు కూడా ఈ ప్రాక్టీస్ సెషన్లలో భాగం కానుంది. దేశవాళీ, యువ ఆటగాళ్లకు అంతర్జాతీయ జట్లతో తలపడే అవకాశం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 2న నవీ ముంబైలో ఇండియా-ఏ, యూఎస్ఏ జట్లు తలపడనుండగా, ఫిబ్రవరి 6న బెంగళూరులో నమీబియాతో ఇండియా-ఏ తలపడనుంది. ఈ మ్యాచ్?లు యువ ఆటగాళ్లకు తమ టాలెంట్?ను నిరూపించుకోవడానికి ఒక మంచి వేదికగా నిలవనున్నాయి.

# బడ్జెట్ అనే పదం ఎక్కడి నుండి వచ్చింది




దేశ కేంద్ర బడ్జెట్ 2026 ఆదివారం ఫిబ్రవరి 1వ తేదీ నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఇది నిర్మలమ్మకు తొమ్మిదవ కేంద్ర బడ్జెట్. ఆమె ఉదయం 11 గంటలకు తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభిస్తారు. ట్రంప్ సుంకాలపై ప్రపంచ ఉద్రిక్తతల మధ్య, మోడీ ప్రభుత్వ బడ్జెట్?లో ఏది ప్రత్యేకంగా ఉంటుందో తెలిసిపోనుంది. దానికి ముందు దేశ బడ్జెట్ గురించి మీకు తెలియని కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. “బడ్జెట్” అనే పదం ఎక్కడి నుండి వచ్చింది ప్రజలు తరచుగా బడ్జెట్ గురించి చర్చిస్తారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని నిశితంగా పరిశీలిస్తారు. కానీ “బడ్జెట్” అనే పదం ఎక్కడ ఉద్భవించిందో మీకు తెలుసా ఇది ఫ్రెంచ్ పదం “బుల్గా” నుండి ఉద్భవించింది. అంటే సాధారణ పరిభాషలో తోలు సంచి అని అర్థం. ఫ్రెంచ్ పదం “బౌగెట్” “బల్గా” నుండి ఉద్భవించింది. దీని నుండి ఆంగ్ల పదం “బాగెట్” వచ్చింది. ఈ పదం “బాగెట్” నుండి “బడ్జెట్” అనే పదం వాడుకలోకి వచ్చింది. దాని పేరుకు తగ్గట్టుగానే బడ్జెట్‌లను చాలా కాలం పాటు తోలు సంచులలో తీసుకెళ్లేవారు. కాలానుగుణంగా బడ్జెట్ బ్రీఫ్ కేసును మార్చారు.బడ్జెట్ అనే పదం వచ్చిన తర్వాత ప్రపంచంలో మొదటి సాధారణ బడ్జెట్‌ను ఎక్కడ ప్రవేశపెట్టారో, ఎప్పుడు ప్రవేశపెట్టారో, ఎవరు ప్రవేశపెట్టారో తెలుసుకుందాం. బడ్జెట్ చరిత్రను పరిశీలిస్తే ప్రభుత్వం ప్రజలకు సమర్పించే సంవత్సరానికి దేశ ఆదాయం మరియు వ్యయాల ఖాతా అయిన బడ్జెట్ పత్రం మొదట బ్రిటన్?లో ప్రారంభించారని నివేదికలు చెబుతున్నాయి. భారతదేశపు తొలి బడ్జెట్ (భారతదేశపు తొలి బడ్జెట్) బ్రిటిష్ కాలంలో ప్రవేశపెట్టారు. దీనిని బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ 1860 ఏప్రిల్ 7న బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం పొందిన తర్వాత స్వతంత్ర భారతదేశం తొలి బడ్జెట్ చరిత్రను పరిశీలిస్తే, దీనిని 1947 లో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. బ్రిటిష్ వారు దేశం విడిచి వెళ్ళిన తర్వాత ఆర్.కె. షణ్ముఖం చెట్టి దేశానికి తొలి ఆర్థిక మంత్రి అయ్యారు. ఆయన నవంబర్ 26, 1947 న దేశ బడ్జెట్?ను ప్రవేశపెట్టారు. 1892 లో జన్మించిన షణ్ముఖం చెట్టి వృత్తిరీత్యా న్యాయవాది. అలాగే ప్రసిద్ధ ఆర్థికవేత్త.

# భారత్, యూరోపియన్ యూనియన్‌లు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని విజయవంతంగా ముగించాయి.



వాషింగ్టన్ సుంకాల విధానాల వల్ల ఏర్పడిన అస్థిర ప్రపంచ వాతావరణం, వాణిజ్య అడ్డంకుల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఖీూ యూరోపియన్ యూనియన్?కు భారత్? ఎగుమతులను రూ.64 లక్షల కోట్లు పెంచుతుందని భావిస్తున్నారు. ఇది భారతదేశ ూవీజులు, తయారీదారులు, రైతులు, నిపుణులకు జుఖ మార్కెట్లను కూడా తెరుస్తుంది. ఇది 9,425 టారిఫ్ లైన్లను తొలగించడం, వస్త్రాలు, దుస్తులు, తోలు, రత్నాలు, నగలు, హస్తకళలు, టీ, సుగంధ ద్రవ్యాలు, సముద్ర ఉత్పత్తులు, అలాగే ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలతో సహా హైటెక్ ఎగుమతుల వంటి శ్రమ-ఇంటెన్సివ్ రంగాలకు మార్కెట్ ప్రాప్యతను పెంచాలని ప్రతిపాదిస్తుంది.ఈ అంశాలన్నింటిలో ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఖీూ అనేక రాష్ట్రాలకు భారీ ప్రయోజన చేకూరనుంది. వాటిలో మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్? కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం చిన్న రాష్ట్రాలకు, పెద్ద రాష్ట్రాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుండి తమిళనాడు వరకు డజనుకు పైగా రాష్ట్రాలు, పెద్దవి, చిన్నవి రెండూ ఎగుమతి ప్రయోజనాలు పొందనున్నాయి. ఈ ఒప్పందం నుండి తెలంగాణ, ఏపీ ఏ విధంగా ప్రయోజనం పొందుతాయో ఇప్పుడు చూద్దాం.తెలంగాణ.తెలంగాణ రాష్ట్రం వస్త్ర, అధునాతన తయారీ రంగాల సమతుల్య కలయిక నుండి ప్రయోజనం పొందుతుంది. హైదరాబాద్-వరంగల్ లింక్ వస్త్ర, దుస్తులు ఎగుమతులను విస్తరించగలదు, మీవీజులు, శ్రమ-ఇంటెన్సివ్ యూనిట్లలో ఉపాధిని పెంచుతుంది. హైదరాబాద్ ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు పెరుగుతాయి. ఇది అధిక-విలువైన ప్రపంచ సరఫరా గొలుసులలో రాష్ట్ర పాత్రను బలోపేతం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్.యూరోపియన్ యూనియన్ నుండి పెరుగుతున్న డిమాండ్, విలువ జోడింపు ద్వారా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత ఎగుమతి ఆర్థిక వ్యవస్థ బలంగా ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు. విశాఖపట్నం, కాకినాడలలో రొయ్యలు, సముద్ర ఆహార ఎగుమతులు పెరుగుతాయని, మత్స్య, ప్రాసెసింగ్, కోల్డ్-చైన్ రంగాలలో ఉపాధిని సృష్టిస్తుందని భావిసు_న్నారు. విశాఖపట్నం ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు కూడా పెరుగుతాయి.

# కిలో వెండి రూ.3.62లక్షలు- బంగారం రూ.1.65లక్షలు- రికార్డు స్థాయిలో పెరిగన ధరలు



బంగారం, వెండి ధరలు మరోసారి కొత్త రికార్డులు సృష్టించాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,65,200కు చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,49,150గా ఉంది. కేవలం 10 గ్రాములపై రూ.3,200 పెరగడం గమనార్హం. అదే సమయంలో వెండి ధర కూడా ఆకాశాన్ని తాకుతోంది. హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.హైదరాబాద్‌లో పది గ్రాముల బంగారం ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.విజయవాడలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.విశాఖపట్నంలో పది గ్రాముల పుత్తడి ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది. ధరలు పెరగడానికి కారణాలు ఇవే!ఇంతవరకు ఎప్పుడూ లేనంతగా ధరలు పెరగడంతో ఆభరణాల కొనుగోలుదారులు, వివాహ శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం వరకు ఉన్న ధరలతో పోలిస్తే కేవలం కొన్ని రోజుల్లోనే వేల రూపాయల మేర ధరలు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఆశ్రయించడంతో పసిడి ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి.తొలిసారి 5వేల డాలర్ల మార్క్ అయితే అంతర్జాతీయంగా కూడా బంగారం ధరలు మరోసారి రికార్డు స్థాయిని అందుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్?లో సోమవారం ఔన్స్? బంగారం ధర తొలిసారి 5వేల డాలర్లు దాటింది. స్పాట్? బంగారం ధర 1.98 శాతం పెరిగి 5 వేల 100 డాలర్లకు చేరింది. అమెరికా ద్రవ్య విధాన సడలింపు, కేంద్ర బ్యాంకుల బలమైన కొనుగోళ్లు, ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్?లోకి రికార్డు స్థాయిలో నిధుల ప్రవాహం వంటి కారణాలతో గతేడాది బంగారం 64 శాతం పెరిగింది.డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల వల్లేఈ ఏడాది ఇప్పటికే పసిడి ధరలు 17 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ అంతర్జాతీయ సంబంధాలను కొత్తగా మలచడం సహా పెట్టుబడిదారులు సార్వభౌమ బాండ్లు, కరెన్సీల నుంచి బయటకు రావడం కూడా ఈ వృద్ధికి కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అస్థిర పరిస్థితుల దృష్ట్యా బంగారం వైపు మొగ్గుచూపిన ఇన్వెస్టర్లుమరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న అనూహ్య నిర్ణయాలు మార్కెట్‌లో అనిశ్చితిని పెంచుతున్నాయి.ఈ ఏడాది చివరి నాటికి బంగారం ధర మరింతగా!ముఖ్యంగా గ్రీన్?లాండ్?ను దక్కించుకునే క్రమంలో యూరోపియన్ దేశాలపై టారిఫ్లు వేస్తామన్న హెచ్చరికలు ఇన్వెస్టర్లలో ఆందోళన కలిగించాయి. చైనాతో వాణిజ్య ఒప్పందం చేసుకుంటే కెనడాపై 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఫ్రాన్స్?తో వివాదం, బోర్డ్ ఆఫ్ పీస్ వంటి కొత్త అంతర్జాతీయ వేదికల ఏర్పాటు వల్ల ఐక్యరాజ్యసమితి ప్రాధాన్యత తగ్గుతుందన్న భయాలు నెలకొన్నాయి. చైనా వంటి దేశాల కేంద్ర బ్యాంకులు వరుసగా 14వ నెల కూడా భారీగా బంగారాన్ని కొనుగోలు చేయడం ధరల పెరుగుదలకు తోడైంది. ఈ ఏడాది చివరి నాటికి బంగారం ధర ఔన్స్‌కు 5,500 నుంచి 6,000 డాలర్ల వరకు చేరే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా సురక్షితమైన పెట్టుబడిగా ఇన్వెస్టర్లు బంగారం వైపు మొగ్గు చూపుతున్నట్లు చెబుతున్నారు.

గురువారం, జనవరి 29, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12



## ఒక్క హిట్‌తోనే ఎనలేని గుర్తింపు

ఈ క్రమంగా ఆ సినిమా టైటిల్ వారి ఇంటి పేరు కంటే బలంగా మారిపోతుంది. రంగుల ప్రపంచంలో తమకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న ఆ నటులు, తమ అసలు పేర్ల కంటే సినిమా పేర్లతోనే పాపులర్ అయ్యారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఇలా సినిమా పేర్లనే తమ గుర్తింపుగా మార్చుకున్న ఆ నటులు ఎవరు? ఆ పేర్లు రావడానికి కారణమైన ఆయా సినిమాల విశేషాలేంటి 'సత్యం' నుంచి 'ఆహుతి' వరకు సినిమానే ఇంటి పేరుగా మార్చుకున్న ప్రముఖుల గురించి తెలుసుకుందాం..సత్యం రాజేష్‌కామెడీతో పాటు విలక్షణమైన పాత్రలతో అలరిస్తున్న రాజేష్‌కు 'సత్యం' అనే పేరు ఎలా వచ్చిందో తెలుసా నితిన్ హీరోగా వచ్చిన 'సత్యం' సినిమాలో రాజేష్ చేసిన కామెడీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో, అప్పటి వరకు కేవలం రాజేష్‌గా ఉన్న ఆయన 'సత్యం' రాజేష్‌గా మారిపోయారు. ఇప్పుడు ఆయన ఏ సినిమా చేసినా ఆ పేరే బ్రాండ్‌గా నిలుస్తోంది.ఆహుతి ప్రసాద్‌తెలుగు తెరపై క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నటుడు ప్రసాద్. రాజశేఖర్ హీరోగా వచ్చిన 'ఆహుతి' సినిమాలో ఆయన ప్రతినాయకుడిగా అద్భుతంగా నటించారు. ఆ పాత్ర సృష్టించిన ఇంపాక్ట్ వల్ల ఆయన పేరు 'ఆహుతి' ప్రసాద్?గా స్థిరపడిపోయింది. ఆ తర్వాత ఆయన ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించినా, ఆ సినిమా పేరు మాత్రం ఆయన వెంటే ఉండిపోయింది.'అల్లరి' నరేష్‌రవిబాబు దర్శకత్వంలో వచ్చిన 'అల్లరి' సినిమాతో నరేష్ కెరీర్ ప్రారంభమైంది. ఆ సినిమా సాధించిన భారీ విజయంతో నరేష్ ఇంటి పేరు 'అల్లరి'గా మారిపోయింది. ఇండస్ట్రీలో ఇతర నరేష్?లు ఉన్నప్పటికీ, 'అల్లరి' నరేష్ అంటేనే వెంటనే ఈ కామెడీ కింగ్ గుర్తుకువస్తారు.'శుభలేఖ' సుధాకర్‌మెగాస్టార్ చిరంజీవి నటించిన 'శుభలేఖ' సినిమా ద్వారా సుధాకర్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ సినిమాలో ఆయన నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అప్పటి నుంచి సుధాకర్ అనే పేరు ముందు 'శుభలేఖ' చేరిపోయి ఆయన ఇంటి పేరులా మారిపోయింది.'వెన్నెల' కిషోర్‌దర్శకుడు దేవా కట్టా తెరకెక్కించిన 'వెన్నెల' సినిమా ద్వారా కిషోర్ కమెడియన్?గా పరిచయమయ్యారు. అందులో ఆయన కామెడీ టైమింగ్ చూసి ఫిదా అయిన ప్రేక్షకులు, ఆయనను 'వెన్నెల' కిషోర్ అని పిలవడం ప్రారంభించారు. నేడు ఆయన టాలీవుడ్‌లో తిరుగులేని కమెడియన్.'తాగబోతు' రమేష్'మహాత్మా' సినిమాలో ఒక తాగుబోతు పాత్రలో అద్భుతంగా నటించిన రమేష్, ఆ తర్వాత 'తాగబోతు' రమేష్?గా పాపులర్ అయ్యారు. ఆయన చేసే మేనరిజమ్స్, డైలాగ్స్ ఆ పేరుకు తగ్గట్టుగా ఉండి ప్రేక్షకులను అలరిస్తున్నాయి.'దిల్' రాజుకేవలం నటులే కాదు, నిర్మాతలు కూడా ఈ జాబితాలో ఉన్నారు. నితిన్ హీరోగా వచ్చిన 'దిల్' సినిమా భారీ విజయం సాధించడంతో నిర్మాత వెంకట రమణారెడ్డి కాస్తా 'దిల్' రాజుగా మారిపోయారు. ఈ పేరు ఆయనకు ఎంతటి గుర్తింపును ఇచ్చిందంటే, ఇప్పుడు ఆయన ఒక బడా నిర్మాతగా ఎదిగారు.'సిరివెన్నెల' సీతారామశాస్త్రికే. విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'సిరివెన్నెల' సినిమాతో సీతారామశాస్త్రికి ఆ పేరు స్థిరపడిపోయింది. ఆయన రాసిన అద్భుతమైన సాహిత్యం వల్ల ఆ పేరు ఒక గౌరవ ప్రదమైన బిరుదుగా మారింది.సినిమా రంగంలో కష్టపడి సంపాదించుకున్న కీర్తికి ఈ పేర్లే నిదర్శనాలు. పుట్టుకతో వచ్చిన ఇంటి పేరు కంటే, ప్రేక్షకులే ప్రేమతో పిలుచుకునే ఈ పేర్లు ఆ నటుల కెరీర్?లో ఒక మైలురాయిగా మిగిలిపోయాయి. వారి ప్రతిభకు, వారు పోషించిన పాత్రలకు ఇదే అసలైన గౌరవం.

## సింగర్‌గా ఫుల్ డిమాండ్ 38 ఏళ్లకే రిటైర్మెంట్ ప్రకటించిన అర్జిత్ సింగ్



తన తీయటి గొంతుతో ఎన్నో వందలాది పాటలకు ప్రాణం పోసిన ప్రముఖ సింగర్ అర్జిత్ సింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తన అభిమానులకు ఊహించని షాక్ ఇచ్చాడు. ప్లే బ్యాక్ సింగింగ్ కు అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించారు అర్జిత్ సింగ్. ప్రస్తుతం ఈ సింగర్ క్రేజ్ పీక్ స్టేజ్ లో ఉంది. ఇలాంటి సమయంలో రిటైర్మెంట్ ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అర్జిత్ సింగ్ ప్రకటనతో ఆయన అభిమానులు పూర్తిగా నిరాశలో మునిగిపోయారు. అర్జిత్ సింగ్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించార. "హాయ్.. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇన్నేళ్లుగా శ్రోతలుగా నాకు ఇంతటి ప్రేమని అందించినందుకు మీ అందరికి ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. ఇకపై నేను ప్లే బ్యాక్ సింగర్‌గా ఎలాంటి కొత్త ప్రాజెక్టులు తీసుకోవడం లేదని ప్రకటిస్తున్నాను. ఇకపై నేను దీన్ని ఆపేస్తున్నాను. ఇదొక అద్భుతమైన ప్రయాణం. దేవుడు నా పట్ల చాలా దయతో ఉన్నాడు. భవిష్యత్?లో ఒక చిన్న కళాకారుడిగా మరింత నేర్చుకుని నా సొంతంగా మరిన్ని పనులు చేస్తాను. మీ అందరి సపోర్ట్ కి మరోసారి ధన్యవాదాలు. నేను ఇంకా కొన్ని పెండింగ్?లో ఉన్న పనులు(పాటలు) పూర్తి చేయాల్సి ఉంది. వాటిని కంప్లీట్ చేస్తాను. కాబట్టి ఈ ఏడాది మీరు కొన్ని పాటలను నా నుంచి చూడొచ్చు. అదే సమయంలో నేను సంగీతం చేయడం ఆపనని స్పష్టం చేయాలనుకుంటున్నాను' అని పోస్ట్ లో రాసుకొచ్చారు అర్జిత్ సింగ్.ప్రస్తుతం ఈ స్టార్ సింగర్ పెట్టిన ఈ పోస్ట్ వైరల్?గా మారింది. అర్జిత్ సింగ్ హిందీతో పాటు తెలుగు, బెంగాలీ, తమిళం భాషల్లోని పాటలకు కూడా తన గాత్రాన్ని అందించాడు. తెలుగు పాటల విషయానికి వస్తే.. కేడీ, స్వామి రారా, ఉయ్యాల జంపాల, నువ్వే నా బంగారం, నీ జతగా నేనుండాలి, రౌడీ ఫెలో, దోచెయ్, భలే మంచి రోజు, కేశవ, హుషారు, ఓం భీమ్ బుష్ తదితర సినిమాల్లోని పాటకు వర్క్ చేశారు అర్జిత్ సింగ్.ఇటీవలే అరిజిత్ సింగ్ కొత్త పాట విడుదలైంది. సల్మాన్ ఖాన్ రాబోయే చిత్రం 'బాటిల్ ఆఫ్ గల్వాన్' మూవీ లో మాతృభూమి అనే సాంగ్ ను ఆయన ఆలపించారు. ఈ సినిమాకు హిమేష్ రేషమ్మియా సంగీతం అందించారు. ఏప్రిల్ 17న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

## ఆ నమ్మకమే ఈ స్థాయికి చేర్చింది



ఒకప్పుడు కేవలం కలలకే పరిమితమైన వేదిక.. నేడు ఆమె కళ్ల ముందు సాక్షాత్కరి ంచింది. ఇండ స్ట్రీలో బ్యాక్?గ్రౌండ్ లేదు, అండగా నిల బడే వారు లేరు, కనీ సం 'నువ్వు సాధిస్తావు' అని వెన్నుతట్టి చెప్పే గొంతు కూడా వినిపిం చని రోజులు అవి. అయినా వెనకడుగు వేయిలే దు. భయపడలేదు. ఆ నమ్మకమే ఈ స్థాయికి చేర్చింది.. ప్రధాని మోదీ హాజరైన వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా సామ్!కానీ నేడు అదే నటి భారతదేశ అత్యున్నత భవనంలో గౌరవ అతిథిగా అడుగుపెట్టింది. దేశ ప్రధాని, రాష్ట్రపతి వంటి దిగ్గజాలు ఉన్న వేదికపై ఆమె పేరు మారుమోగింది. తన గతాన్ని తలచుకు ంటూ ఆమె చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట కన్నీళ్లు పెట్టిస్తో ంది. కేవలం నటిగానే కాదు, వ్యక్తిగా కూడా ఆమె ఎందరికో స్ఫూర్తి. ఇటీవల రెండో వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన ఈ స్టార్ బ్యూటీ, ఇప్పుడు ఢిల్లీ వేదికగా దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యారు. ఇంతకీ ఆ వేడుకలో ఆమె ఏం చెప్పింది ఆమె ధరించిన ఆ గ్రీన్ శారీ వెనుక ఉన్న విశేషాలేంటో తెలుసుకుందాం..రాష్ట్రపతి భవన్‌లో .భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన 'అట్ హోమ్' రిసెప్షన్‌కు సమంత హాజరయ్యారు. జనవరి 26న జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖర్ వంటి ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి మాత్రమే దక్కే ఈ అరుదైన అవకాశం సమంతకు లభించడం ఆమె అభిమానులకు గర్వకారణంగా మారింది.ఈ సందర్భాన్ని పురస్కరించకుని సమంత సోషల్ మీడియాలో షేర్ చేసిన మాటలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. "చిన్నప్పటి నుంచి నాకు ప్రోత్సహించే వాళ్లు లేరు. ఒకరోజు నేను ఇలాంటి స్థాయికి చేరుకుంటానని చెప్పే అంతర్గత స్వరం కూడా అప్పట్లో లేదు. ఇలాంటి కలలు ఒకప్పుడు చాలా పెద్దవిగా అనిపించాయి. అయినా నేను ఆగకుండా ముందుకు సాగాను. ఈ దేశం నాకు అవకాశం ఇచ్చింది, అందుకు నేను ఎప్పటికీ కృతజ్ఞురాలిని" అంటూ ఆమె రాసిన మాటలు ఆమె పడిన కష్టాన్ని ప్రతిబింబించాయిగ్రీన్ శారీలో దేవకన్యలా..ఈ వేడుకలో సమంత లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాస్టెల్ గ్రీన్ కలర్ చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపించారు. ఈ చీరకు సరిపోయేలా గ్రీన్ మరియు వైట్ స్టోన్స్?తో చేసిన భారీ చోకర్ ధరించి తన అందాన్ని మరింత పెంచుకున్నారు. మినిమల్ మేకప్, సింపుల్ హెయిర్ స్టైల్ తో ఆమె లుక్ పర్ఫెక్ట్ గా కుదిరింది. ఆ ఫొటోలు చూసిన ఫ్యాన్స్ 'క్వీన్ ఈజ్ బ్యాక్' అంటూ కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. సమంత తాజాగా తన కెరీర్ మరియు వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరును ఆమె వివాహం చేసుకున్నారు. కోయంబత్తూరులోని ఇషా యోగా కేంద్రంలో అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహ వేడుక ఘనంగా జరిగింది.



## అనసూయ ఒప్పుకుంటే గుడి కడతా

అనసూయ.. ఈ ముద్దుగుమ్మ గురించి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టి ఇప్పుడు సినిమాల్లో రాణిస్తుంది అనసూయ. జబర్దస్త్ లో తన అందంతో, డాన్స్ లతో, చలాకీ మాటలతో ప్రేక్షకులను కవ్వించింది అనసూయ ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఇక ఇప్పుడు సినిమాల్లో నటిస్తూ అలరిస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్ లో వచ్చిన రంగస్థలం సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకుంది. దాంతో అనసూయకు అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో అనసూయ కీలక పాత్రల్లో కనిపించి మెప్పించింది.ఇప్పుడు టీవీ షోలతో పాటు సినిమాల్లోనూ నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. పెళ్ళై ఇద్దరు పిల్లల తల్లి అయినప్పటికీ అందంలో కుర్రహీరోయిన్స్ తో పోటీపడుతోంది ఈ ముద్దుగుమ్మ. సినిమాలు, టీవీ షోలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది అనసూయ. రెగ్యులర్ గా తన సినిమా అప్డేట్స్ తో పాటు పర్సనల్ లైఫ్ విశేషాలను, ఫోటోలను కూడా పంచుకుంటుంది. ఇక అనసూయకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎంతో మంది అనసూయను అభిమానిస్తుంటారు.. కాగా అనసూయకు వీరాభిమాని అయిన ఓ పూజారి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.అప్పుడెప్పుడో మాయం అయ్యింది.. ఇప్పుడు మెగాస్టార్ మూవీతో ఛాన్స్..అనసూయ అంటే తనకు చాలా ఇష్టమని.. ఆమె కోసం ఏకంగా గుడి కడతానని చెప్పుకొచ్చాడు. అనసూయ పర్మిషన్ ఇస్తే చాలు ఏకంగా ఆమె కోసం గుడి కడతామని తెలిపాడు. అనసూయ అంటే అభిమానమే కాదు అపారమైన గౌరవం కూడా ఉందని.. అప్పట్లో తమిళనాడులో హీరోయిన్ ఖుష్బూకు గుడి కట్టినట్టే అనసూయకు కూడా గుడి కడతామని.. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, అనసూయ అనుమతి కూడా తీసుకుంటాం. ఆమె అంగీకరిస్తే గుడి కట్టడం మొదలుపెడతాం అని చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీని పై అనసూయ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ఇందుకే ఆయన్ను మహా



తెలుగు సినీ పౌరాణికాలలో నటరత్న ఎన్టీఆర్ పురాణ పాత్రల పోషణలో 1963వ సంవత్సరానికి విశేషమైన ప్రాధాన్యత ఉంది. ఆ ఏడాది ఎన్టీఆర్ నటించిన నాలుగు పౌరాణిక చిత్రాలు -- శ్రీకృష్ణార్జున యుద్ధం, వాల్మీకి, లవకుశ, నర్తనశాల -- విడుదలయ్యాయి. వీటిలో నర్తనశాల ప్రత్యేకంగా నిలిచింది. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో, రాజ్యం పిక్చర్స్ బ్యానర్?పై లక్ష్మీరాజ్యం, శ్రీధరరావు నిర్మించిన ఈ మూవీలో ఎన్టీఆర్ అర్జునుడిగా, బృహన్నలగా ద్విపాత్రాభినయం చేశారు. బృహన్నల పాత్ర ఎన్టీఆర్?కు ఒక సవాల్?గా నిలిచింది. రావణుడు లేదా భీష్ముడి వంటి పౌరుష పాత్రలు కాకుండా.. అటు ఆడ, ఇటు మగ కానీ బృహన్నల పాత్రను పోషించడానికి ఆయన మొదట సందేహించారు. ఆర్ట్ డైరెక్టర్ టీవీఎస్ శర్మ లోతైన రీసెర్చ్ చేసి.. బృహన్నల గెటప్‌ను రూపొందించారు. శిల్ప, వాస్తు శాస్త్రాలు, కేరళ కేశాలంకరణ, ఆంధ్రా మహిళల చొక్కాలు, రాయలసీమ ఆభరణాలు, కేరళ తలపాగాలను అధ్యయనం చేసి, 10 రకాల గెటప్?లను సృష్టించారు. వాటిలో రెండు సినిమా కోసం సెలక్ట్ అయ్యాయి. ఎన్టీఆర్ ప్రముఖ రూపశిల్పి హరిబాబుతో మేకప్ చేయించుకొని, తన దర్శకుడు వెంపటి పెదసత్యం వద్ద ప్రతిరోజూ తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు శిక్షణ తీసుకున్నారు. ఈ చిత్రంలో ద్రౌపది పాత్రను పోషించడానికి తొలుత ఒప్పుకోలేదు, తన బరువు కారణంగా పాత్రకు తగినట్లు లేనని భావించారు. అయితే ఎన్టీఆర్, ఆమె భర్త జెమినీ గణేశన్ నచ్చజెప్పడంతో ఆమె అంగీకరించారు. ద్రౌపదిగా సావిత్రి అద్భుత అభినయం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.



## వెంకటేశ్‌తో సినిమాపై అప్డేట్ ఇచ్చిన తరుణ్ భాస్కర్

ఫ్యామిలీ హీరో వెంకటేశ్‌తో దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించాల్సిన సినిమా చాలాకాలంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే సినిమాకు సంబంధించి తాజాగా తరుణ్ భాస్కర్ కీలక అప్డేట్ ఇచ్చారు. తరుణ్ భాస్కర్ హీరోగా దర్శకుడు సంజీవ్ ఏఆర్ 'ఓం శాంతి శాంతి శాంతిః' మూవీని తెరకెక్కించారు. ఈ సినిమాలో టాలీవుడ్ యంగ్ బ్యూటీ ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం ఈనెల 30న థియేటర్లలో విడుదల కానుంది. మూవీ ఈ ప్రమోషన్లలో భాగంగా సోమవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నటుడు విశ్వక్ సేన్ హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో తరుణ్ తన కెరీర్‌లో చాలా కాలంగా ఎదురుచూస్తున్న వెంకటేశ్‌తో చేయాల్సిన ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో ఫుల్ వైరల్‌గా మారాయి.విక్టరీ వెంకటేష్‌తో 'డెక్కన్ డెర్బీ'గుర్రపు పందెం జూదగాడి కథాంశంతో విక్టరీ వెంకటేశ్?తో 'డెక్కన్ డెర్బీ' అనే చిత్రాన్ని ప్లాన్ చేసినట్లు 2019లో తరుణ్ తెలిపారు. ఈ సినిమాను నిర్మించేందుకు సురేశ్ బాబు కూడా అంగీకరించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదని చెప్పారు. ఈ విషయంపై స్పందించిన తరుణ్ భాస్కర్ "ఆ ప్రాజెక్ట్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం నా నిర్ణయమే. ముఖ్యంగా స్క్రీన్‌ప్లేలో, రెండో భాగంలో ఇంకా మెరుగులు దిద్దాల్సి ఉంది. అలాగే సినిమా టెక్నికల్ స్టాండర్డ్స్ కూడా ఒక కారణం" అని స్పష్టం చేశారు. ప్రస్తుతం స్క్రిప్‌పై మళ్లీ సీరియస్‌గా పని చేస్తున్నానని ఆయన వెల్లడించారుషూటింగ్ ఎప్పుడంటేసినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందనే ప్రశ్నకు "ఈ ఏడాదైనా కావచ్చు, లేదా తర్వాతైనా కావచ్చు. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ పూర్తిగా నాపైనే ఆధారపడి ఉంది" అని తరుణ్ సమాధానమిచ్చారు. ఈ చిత్రానికి సంబంధించిన పనులు ఇంకా చేయాల్సి ఉందని డైరెక్టర్ తలిపారు. ఈ కాంబినేషన్ కోసం వెంకీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఈ సినిమా పట్టాలెక్కితే, తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో స్టార్ హీరో ప్రధాన పాత్రలో నటించే తొలి చిత్రంగా అతని కెరీర్‌లో ఈ చిత్రం నిలవనుంది.ఈ సినిమా విషయానికి వస్తేఇక తరుణ్ భాస్కర్--వెంకటేశ్? ప్రాజెక్ట్ విషయానికొస్తే, ఇది క్రైమ్ కామెడీ లేదా హారర్ కామెడీ నేపథ్యంలో ఉండొచ్చని గతంలోనే తరుణ్ సంకేతాలు ఇచ్చారు. తాజాగా స్క్రిప్ట్ పనులు తుది దశకు చేరుకున్నాయని, వెంకటేశ్‌బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా చాలా కొత్తగా ఈ సినిమా ఉండబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.వెంకటేశ్ బిజీ లైనప్‌ఇదిలా ఉండగా, విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంతో బిజీగా ఉన్నారు. అలాగే 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్‌తో పాటు అనిల్ రావిపూడితో మరో ప్రాజెక్ట్ కూడా ఆయన లైనప్?లో ఉన్నట్లు సమాచారం. వెంకీ-- తరుణ్ భాస్కర్ కాంబినేషన్ నిజమైతే టాలీవుడ్‌లో ఇది మరో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ అవుతుందనే చెప్పాలి.తరుణ్? తనకు బిగ్ సపోర్టర్‌అన్న విశ్వక్‌ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా వచ్చిన విశ్వక్ సేన్ తరుణ్?ను ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. తరుణ్ భాస్కర్ తనకి సొంత సోదరుడి వంటివాడని, కష్టకాలంలో తరుణ్? తనకు తోడుగా నిలిచారని పేర్కొన్నారు. తరుణ్ మంచి నటుడిగా బిజీ అవ్వడం సంతోషంగా ఉందని, అయితే అతను మళ్లీ దర్శకత్వం వైపు ఎప్పుడు వస్తాడాఅని తాను ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. తాను గత ఏడాది కాలంగా పబ్లిక్ ఈవెంట్లకు దూరంగా ఉంటూ 'అండర్‌గ్రౌండ్‌లో గడుపుతున్నానని, కేవలం ఇది తన కుటుంబ వేడుక లాంటిది కాబట్టే ఇక్కడికి వచ్చానని సరదాగా వ్యాఖ్యానించారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com